సాక్షి
అనకాపల్లి
ఆదివారం । 10 । సెప్టెంబర్ । 2023



అవార్డు గ్రహీతకు సత్కారం

విశాఖ: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రిన్సిపాల్ వి.సుశీల్‌కుమార్‌ను అగనంపూడిలో ఘనంగా సత్కరించారు.



గోసంరక్షణకు విరాళం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి గోసంరక్షణ పథకానికి చంద్రిక అనే దాత రూ.రెండు లక్షలు అందజేశారు.



అప్పన్నకు ఆర్జిత సేవలు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామికి శనివారం జీలకర్ర బెల్లం, మాంగల్యధారణలతో నిత్య కల్యాణం జరిగింది.

పత్తా లేని పచ్చ తమ్ముళ్లు



- చంద్రబాబు అరెస్టుతో టీడీపీ శ్రేణుల్లో అయోమయం
- దిక్కుతోచని స్థితిలో పార్టీ నేతలు, కార్యకర్తలు
- జిల్లాలో మొక్కుబడి నిరసనలు
- అయ్యన్న ఇలాకాలో స్పందన శూన్యం

సాక్షి, అనకాపల్లి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టు ఆ పార్టీ శ్రేణులకు గట్టి షాక్‌నిచ్చింది. ఇన్నాళ్లూ తాను నిప్పుగా చెప్పుకునే బాబు ఇప్పుడు అరెస్టు నుంచి తప్పించుకోలేక పోవడం వీరిని అయోమయంలోకి నెట్టేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు సీఐడీకి పక్కా ఆధారాలతో బుక్ అయిపోయారంటూ వీరు అంతర్మథనంలో పడుతున్నారు. ఈ అరెస్టుపై ప్రజల నుంచి కూడా ఏమాత్రం స్పందన లేకపోవడం వారిని మరింత నిరుత్సాహానికి గురి చేసింది. తమ అధినేత జైలుకెళ్తే పార్టీ పరిస్థితి, భవిష్యత్తు ఏమిటంటూ మథనపడుతున్నారు. తూరుపు తెల్లారేసరికే చంద్రబాబు అరెస్టయ్యారన్న వార్తలు గుప్పుమన్నాయి. తొలుత అది నిజం కాదనుకున్న తెలుగు తమ్ముళ్లు కాసేపటికి నిర్ధారణ కావడంతో ఆందోళన చెందారు. రోడ్డెక్కి నిరసనలు తెలియజేయాలా? వద్దా? అన్న మీమాంసలో పడ్డారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులు కొందరిని ఎక్కడికక్కడే కట్టడి చేశారు. వీరు విధ్వంసాలకు పాల్పడవచ్చన్న అనుమానంతో కొంతమంది టీడీపీ ముఖ్య నేతలను హౌస్ అరెస్టులతో ఇళ్లకే పరిమితమయ్యారు. హౌస్ అరెస్టులైన నాయకుల సూచనలతో అక్కడక్కడ కొందరు కార్యకర్తలు హడావుడి చేయగా ఇంకొందరు మొక్కుబడిగా రోడ్లపైకి రావడానికి ప్రయత్నించారు తప్ప స్వచ్ఛందంగా ముందుకు రాలేదు. మరికొందరు నాయకులైతే అధినేత చంద్రబాబు ప్రాపకం కోసం అన్నట్టు తమ ఇళ్ల నుంచే ప్రకటనలు ఇచ్చారు. మరోవైపు చంద్రబాబుకు మునుపెన్నడూ ఇలాంటి దుస్థితి దాపురించలేదంటూ కార్యకర్తలు నిట్టూరుస్తున్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సామూహిక నిరాహార దీక్షలకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఇచ్చిన పిలుపుపై కూడా టీడీపీ శ్రేణులు ఊగిసలాటలో ఉన్నారు.

ఉదయం బస్సుల నిలిపివేత

చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో టీడీపీ శ్రేణులు బస్సుల ధ్వంసానికి పూనుకుంటారన్న భావనతో ఆర్టీసీ అధికారులు ముందస్తుగా వాటిని నిలిపివేశారు. ఉదయం ఆరు గంటల తర్వాత డిపోల నుంచి బయలుదేరాల్సిన బస్సులను డిపోలకే పరిమితం చేశారు. ఎక్కడా ఉద్రిక్త పరిస్థితి లేకపోవడంతో పదకొండు గంటల నుంచి బస్సులను నిర్ణీత ప్రాంతాలకు యథావిధిగా పంపించారు. ఆర్టీసీ విశాఖ రీజియన్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే వాటిలో 25 శాతం వరకు సర్వీసులను నిలిపివేశారు. ఫలితంగా సుమారు 40 వేల కిలోమీటర్ల మేర ఇవి తిరగకుండా పోయాయి.

తూతూమంత్రంగానే నిరసనలు

జిల్లాలో చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలు తూతూమంత్రంగానే ఉన్నాయి. ప్రథమ శ్రేణి నాయకులను పోలీసులు హౌస్ అరెస్టులు చేశారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు పెద్దగా స్పందించకపోవడం గమనార్హం. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఉన్న నర్సీపట్నం నియోజవర్గంలో చంద్రబాబు అరెస్ట్‌పై నిరసన కార్యక్రమాలే కరువయ్యాయి. పాయకరావుపేట, యలమంచిలి, మాడుగుల నియోజకవర్గంలో మొక్కుబడిగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అనకాపల్లి, చోడవరం నియోజవర్గంలో తృతీయ శ్రేణి నాయకులు రోడ్డుపై బైఠాయించి..10 నిమిషాల పాటు నిరసన తెలిపారు.

దారి తప్పిన లక్ష్యం



యువతకు నైపుణ్యాలను కల్పించడం ద్వారా ఉపాధిని కల్పించాలన్నది స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లక్ష్యం. మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సంస్థలో వందలాది కోట్ల నిధులను స్వాహా చేశారని, ఇందులో చంద్రబాబు ప్రధాన పాత్ర పోషించారని సీఐడీ అధికారులు విచారణలో నిగ్గు తేల్చారు. నిర్దోషినని కోర్టులో నిరూపించుకోవాలి.

–వి.సింహాద్రప్పుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు, వి.సంతపాలెం, కె.కోటపాడు మండలం

నిర్భయంగా ఎదుర్కోవాలి



అభియోగాలు వచ్చినపుడు నేరం చేయని పక్షంలో నిర్భయంగా ఎదుర్కోవాలి. చట్టాలకు లోబడి వ్యవహరించాలి. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో దారి తప్పిన రూ.371 కోట్లు ప్రజల సొమ్ము. దేనికి ఖర్చు చేశామో నిరూపిస్తే సరిపోతుంది కదా. రాజకీయం చేయడం, కార్యకర్తలను రెచ్చగొట్టడం మంచి పద్ధతి కాదు.

–వజ్రపు సూర్యనారాయణ, రిటైర్డ్ తహసీల్దార్, దొండపూడి, రావికమతం మండలం

నిరుద్యోగులకు వెచ్చించిన డబ్బులే దొరికాయా?



40 ఏళ్ల రాజకీయ చరిత్ర, 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుకు నిరుద్యోగుల కోసం వెచ్చించిన డబ్బులే దొరికాయా? ఇంత అడ్డంగా దొరికిపోయినా.. అక్రమంగా అరెస్ట్ చేశారని మొసలి కన్నీరు ఎందుకు..? ఇప్పటికైనా చేసిన తప్పు ఒప్పుకుంటే ప్రజలు క్షమిస్తారు. లేదంటే ఏ నిరుద్యోగులను మోసం చేశారో.. అదే నిరుద్యోగులు తగిన గుణపాఠం చెబుతారు. మనకు చట్టాలు, న్యాయస్థానాలు ఉన్నాయి. చంద్రబాబు నిజంగా నిజాయితీపరుడే అయితే కోర్టులో నిరూపించుకుంటే మంచిది.

–డాక్టర్ విజయకుమార్, ఏయూ విశ్రాంత ప్రొఫెసర్

ఆధారాలతోనే అరెస్టు



ధర్మశ్రీ

చోడవరం: ఆధారాలతో చంద్రబాబు దొరికిపోవడంతోనే దర్యాప్తు సంస్థ అరెస్టు చేసిందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. హవాలా కుంభకోణంలో అరెస్టవుతానని బాబుకు ముందే తెలుసని, అందుకే గత నాలుగు రోజులుగా వివిధ సభల్లో తన అరెస్టు గురించి ప్రస్తావిస్తూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంపై గతంలో ఈడీ, సీఐడీ, ఇతర సంస్థలు దర్యాప్తు చేశాయని, పూర్తి ఆధారాలు లభించడంతో చంద్రబాబును అరెస్టు చేశారన్నారు.

చట్టం ముందు అందరూ సమానమే



బొడ్డేడ ప్రసాద్

మునగపాక (అనకాపల్లి): చట్టం ముందు అందరూ సమానమేనని, అడ్డంగా దొరికిన చంద్రబాబు అవినీతి నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే టీడీపీ నేతలు నానా రాద్ధాంతం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. మునగపాకలో తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం ఊపిరి పోసుకుందని తెలిపారు. జీఎస్టీ, ఇంటిలిజెన్స్, ఐటీ, ఈడీ, సెబీ వంటి దర్యాప్తు సంస్థలన్నీ విచారించిన మేరకు చంద్రబాబు రూ.371 కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. డబ్బు విడుదలపై ఆర్థిక శాఖ అధికారులు కొర్రీలు పెడితే... విడుదల చేయమని చంద్రబాబు ఆదేశాలు ఇచ్చిన సంగతి వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 70కి పైగా షెల్ కంపెనీల ద్వారా డబ్బులు చేతులు మారి తిరిగి చంద్రబాబు బినామీ ఖాతాల్లోకి చేరిందన్నారు.

బాలలతో పనిచేయించిన దుకాణ యజమానులకు జరిమానా

చోడవరం: బాలలతో పనిచేయిస్తున్న తొమ్మిదిమంది యజమానులకు లోక్ అదాలత్ కోర్టు జరిమానా విధించిందని చోడవరం సహాయక కార్మిక శాఖ అధికారి పి. సూర్యనారాయణ శనివారం తెలిపారు. తమ పరిధిలో ఉన్న చోడవరం, దేవరాపల్లి, వి. మాడుగుల, అరుకు, పాడేరు, పెదబయలు, కుంచుమండ మండలాల పరిధిలో ఇటీవల దాడులు చేసి బాలకార్మికులను గుర్తించామన్నారు. 14 ఏళ్లలోపు వయస్సున్న బాలలతో పనిచేయిస్తున్న తొమ్మిదిమంది దుకాణాల యజమానులపై కేసు నమోదు చేశామన్నారు. దీనిలో భాగంగా చోడవరం కోర్టు ఆవరణంలో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో తొమ్మిది మంది యజమానులకు న్యాయమూర్తి ఎం. శివకిరణ్ జరిమానా విధించారని సూర్యనారాయణ చెప్పారు.

నేటి నుంచి కార్పొరేటర్ల అధ్యయన యాత్ర

సందిగ్ధంలో టీడీపీ కార్పొరేటర్లు

డాబాగార్డెన్స్ (విశాఖ): జీవీఎంసీ కార్పొరేటర్లు ఆదివారం నుంచి అధ్యయన యాత్ర చేపట్టనున్నారు. అమృత్‌సర్, శ్రీనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు, తాగు, మురుగునీటి వ్యవస్థల నిర్వహణపై అధ్యయనం చేయనున్నారు. అధ్యయన యాత్రలో భాగంగా అమృత్‌సర్, శ్రీనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం కానున్నారు. అలాగే పెహల్‌గం, డాల్‌లేక్ బోటింగ్, సోనామార్గ్, జోజిల్లా, జీరో పాయింట్, తాజ్వాస్, కాత్రా, మాతా వైష్ణోదేవి టెంపుల్, గోల్డెన్ టెంపుల్, జలియన్‌వాలాబాగ్, ఇండో - పాక్ వార్ బోర్డర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అధ్యయనం చేయనున్నారు. ఈ నెల 10న బయలుదేరి వెళ్లనున్నారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు సందిగ్ధంలో పడ్డారు. చంద్రబాబు అరెస్టు దృష్ట్యా అధ్యయన యాత్రకు వెళ్లాలా? వద్దా? అనే మీమాంసలో పడ్డారు. చంద్రబాబుకు బెయిల్ వస్తే వెళ్దామని, బెయిల్ రాకుండా వెళ్తే.. క్యాడర్ ఏమంటుందనే సందిగ్ధంలో ఉన్నారు. బెయిల్ రాకుండా వెళ్తే... చంద్రబాబుని అరెస్టు చేస్తే జీవీఎంసీలో తెలుగుదేశం పార్టీకి చెందిన కార్పొరేటర్లు పండగ చేసుకుంటున్నారనే విమర్శలకు తావిస్తోందేమోనన్న ఆలోచనలో పడ్డారు.

మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దాం



మట్టి గణపతి ప్రతిమలతో జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ, తదితరులు

డాబాగార్డెన్స్ (విశాఖ): పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దామని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ నగరవాసులకు విజ్ఞప్తి చేశారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విత్తనాలతో కూడిన మట్టి గణేష్ ప్రతిమలను తయారు చేసే విధానాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు నగర ప్రజలు విత్తనాలతో తయారు చేసిన మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని కోరారు. వీటిని నిమజ్జనం చేశాక మొక్కలు మొలుస్తాయని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కాలుష్యం పెరిగిపోయి మానవాళికి ప్రమాదం వాటిల్లుతుందని చెప్పారు. నగరంలో పీవోపీతో తయారు చేసిన వినాయక విగ్రహాలు ఉపయోగించకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, ఎన్జీవోలు నగర ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, డీసీ (రెవెన్యూ) ఫణిరామ్, కార్యదర్శి నల్లనయ్య తదితరులు పాల్గొన్నారు.

స్నాతకోత్సవం.. అదిరెను సంబరం..

- ఉత్సాహభరితంగా ఏయూ కాన్వొకేషన్
- చాన్సలర్ హోదాలో హాజరైన గవర్నర్ అబ్దుల్ నజీర్
- కొలకలూరి ఇనాక్, అల్లూరి ఇంద్రకుమార్‌లకు డాక్టరేట్లు ప్రదానం
- ముఖ్య అతిథిగా జీఎంఆర్ సంస్థల అధినేత హాజరు



గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో స్నాతకోత్సవానికి హాజరైన అతిథులు



గవర్నర్‌కు జ్ఞాపిక బహూకరిస్తున్న జీఎం రావు

ఏయూక్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం సంయుక్త స్నాతకోత్సవం పండగలా జరిగింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత నిర్వహించిన స్నాతకోత్సవంతో వర్సిటీలో శనివారం ఉదయం 10 గంటల నుంచే సందడి వాతావరణం నెలకొంది. వందలాది మంది పీహెచ్‌డీ డిగ్రీలు, జ్ఞాపికలు, బహుమతులు అందుకున్నారు. తమ ఆనందాన్ని, అపురూప క్షణాలను కుటుంబ సభ్యులతో పంచుకుంటూ ఆనందపరవశులయ్యారు. డాక్టరేట్, మెడల్స్ తీసుకుంటున్న వారు సంప్రదాయ వస్త్రాలను వేసుకుని కుటుంబ సభ్యులతో ఫొటోలు తీసుకుంటూ సందడి చేశారు. గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చాన్సలర్ హోదాలో స్నాతకోత్సవానికి హాజరై జీఎంఆర్ అధినేత జి.ఎం.రావుకు డాక్టర్ ఆఫ్ సైన్స్, ఎస్వీ యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి కొలకలూరి ఇనాక్, అవంతి ఫీడ్స్ ఎం.డి అల్లూరి ఇంద్రకుమార్‌లకు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశారు.

పూర్వ విద్యార్థే ముఖ్య అతిథిగా..

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదువుకోవడం గర్వకారణం. ఏయూ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకోవడం మరింత గర్వకారణం. ఈ రెండూ సాధించిన జీఎంఆర్ సంస్థల అధినేత జి.ఎం.రావు మరో గౌరవాన్ని పొందారు. తాను చదువుకున్న ఏయూలో జరిగిన స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ ఆఫ్ సైన్స్‌ను స్వీకరించారు. గతంలో ఎవ్వరూ ఇటువంటి గౌరవాన్ని పొందలేదు. ఏయూలో సాధారణ విద్యార్థిగా అడుగిడిన జీఎంఆర్ తన స్వశక్తితో దేశం గర్వించే వ్యాపారవేత్తలలో ఒకరిగా ఎదిగారు. ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం(ఏఏఏ) బలోపేతం చేయడానికి జీఎంఆర్ తనవంతు సహకారం అందిస్తున్నారు. సొంత నిధులతో కార్యాలయం, సమావేశ మందిరం, ఇతర మౌలిక వసతులు కల్పించడంతో పాటు మూలనిధికి ఉదారంగా విరాళం అందించారు. రతన్ టాటా, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వంటి వారిని పూర్వ విద్యార్థుల సమావేశానికి తీసుకువచ్చారు. ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్‌గా తన విలువైన కాలాన్ని, మేధస్సును సంఘ అభివృద్ధికి వెచ్చిస్తున్నారు. కాగా.. 2009లో జీఎంఆర్‌కు ఏయూ గౌరవ డాక్టరేట్ అందించింది.

నలుగురికి బెస్ట్ రీసెర్చర్ అవార్డులు

స్నాతకోత్సవంలో నలుగురు ఆచార్యులకు బెస్ట్ రీసెర్చర్ అవార్డులను ప్రదానం చేశారు. 2018 సంవత్సరానికి ఆచార్య కె.శ్రీనివాసరావు(స్టాటిస్టిక్స్), 2019కి ఆచార్య వి.కృష్ణమోహన్(కామర్స్ మేనేజ్‌మెంట్), 2020కి ఆచార్య బి.మోహన్‌వెంకటరామ్(కామర్స్ మేనేజ్‌మెంట్), 2021కి ఆచార్య వజీర్ మహ్మద్(సివిల్ ఇంజినీరింగ్)లకు గవర్నర్ చేతుల మీదుగా అవార్డులు అందించారు.

గవర్నర్‌కు సత్కారం

స్నాతకోత్సవంలో హెచ్‌పీసీఎల్ సీఎండీ పుష్పకుమార్ జోషి, హెచ్‌ఆర్ఎం విభాగంలో ఆచార్య వల్లభనేని రామ కృష్ణారావు ఎండోమెంట్‌ప్రైజ్‌ను స్వీకరించారు. ఉన్నత విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్(ఎన్‌సీఎల్‌టీ) సభ్యుడు ఎస్.వి.ఆర్.కె బదరీనాథ్ డాక్టరేట్‌ను అందుకున్నారు. స్నాతకోత్సవంలో భాగంగా గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను వర్సిటీ తరఫున వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. గవర్నర్ చేతుల మీదుగా ముఖ్య అతిథి జి.ఎం.రావు, గౌరవ డాక్టరేట్ గ్రహీతలు కొలకలూరి ఇనాక్, అల్లూరి ఇంద్రకుమార్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణలను సత్కరించారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, పూర్వ ఉపకులపతులు ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు, బీల సత్యనారాయణ, ప్రిన్సిపాళ్లు, వర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

1926 మందికి సీటింగ్ ఏర్పాట్లు

స్నాతకోత్సవం ఏర్పాట్లలో అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారు. డాక్టరేట్ మెడల్స్ తీసుకునే వారికి ప్రత్యేకంగా సీటింగ్ ఏర్పాట్లు చేసి, వారికి సహకారం అందించడానికి వలంటీర్లను నియమించారు. స్నాతకోత్సవ మందిరంలో మొత్తం 1,926 మందికి సీటింగ్ ఏర్పాట్లు చేశారు. అతిథులకు 60, వీవీఐపీలకు 40, స్పెషల్ అవార్డీలకు 40, ప్రైజ్‌లు వారికి 24, ఎంఫిల్ వారికి 8, పీహెచ్‌డీలు పొందిన వారికి 563, యూజీ, పీజీ గోల్డ్ మెడల్స్ అందుకున్న వారికి 155, నిర్వాహకులకు 68, మీడియాకు 44, ఏయూ ఆచార్యులకు 124, పీహెచ్‌డీ చేసిన వారి కుటుంబ సభ్యులకు 296 సీట్లు కేటాయించారు. పైనున్న గ్యాలరీలో కుటుంబ సభ్యులకు 252, యూజీ, పీజీ అవార్డీలకు 252 సీట్లు ఏర్పాటు చేశారు.

న్యూస్‌రీల్

13న లక్ష తులసి పూజ



సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

పద్మనాభం: పద్మనాభంలోని కుంతీ మాధవ స్వామి ఆలయంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న లక్ష తులసి పూజలో భక్తులు భాగస్వాములు కావాలని ఎంపీపీ కంటుబోతు రాంబాబు కోరారు. కుంతీ మాధవ స్వామి ఆలయంలో లక్ష తులసిపై శనివారం ఉత్సవ కమిటీ, భక్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడు గంటలకు కుంతీ మాధవ స్వామికి పంచామృత అభిషేకాలు జరుగుతాయన్నారు. 9.30 గంటలకు లక్ష తులసి పూజ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో బుగత సత్యనారాయణ, తాలాడ పద్మనాభం, కంటుబోతు ఎర్నాయుడు, బోని సన్యాసినాయుడు, సుంకర నారాయణరావు, గాడు అప్పలరాజు, తాలాడ నరిసింహనాయుడు, అర్చకుడు పవన్ పాల్గొన్నారు.

ప్రధాన ఆలయాల వద్ద ధర్మప్రచారాలు



భీమునిపట్నం : అన్ని ప్రాంతాల్లోని ప్రధాన ఆలయాల వద్ద ధర్మ ప్రచారాలను త్వరలో నిర్వహిస్తామని ఏపీ ధార్మిక పరిషత్ ప్రత్యేక సభ్యులుగా నియమితులైన నర్సింహస్వామివారి ఆలయ ప్రధాన అర్చకులు ఆర్.సింగరాచార్యులు శనివారం తెలిపారు. ప్రభుత్వం తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించడంపట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని ప్రధాన ఆలయాల వద్ద ధర్మప్రచారాలతో పాటు సనాతన ధర్మం గొప్పదనంపై ప్రచారం నిర్వహిస్తామని వెల్లడించారు.

నేడు డిజిటల్ మార్కెటింగ్ వెబినార్

సీతమ్మధార : నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్.ఎస్.డి.సి),డేటా ప్రో సంస్థ సంయుక్తంగా ఆదివారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఆన్‌లైన్‌లో వెబినార్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డిజిటల్ మార్కెటింగ్ ఎక్స్‌పర్ట్ తానేటి ప్రమోద్‌నందా తెలిపారు. ఆన్‌లైన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ డేటాప్రో ఉచితంగా ''ఈ'' సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలు కోసం 9100831404కు సంప్రదించాలన్నారు.

ప్రశాంతంగా హిందీ హయ్యర్ పరీక్షలు



భీమిలి నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్‌లో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

తగరపువలస: దక్షిణ భారతదేశ హిందీ ప్రచార సభ-చెన్నై ఆధ్వర్యంలో శనివారం హయ్యర్ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమయ్యాయి. భీమిలి నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్ కేంద్రంగా జరిగిన ప్రవేశిక, రాష్ట్ర భాష విశారద పూర్వార్ధ, రాష్ట్రభాష విశారద ఉత్తరార్ధ, రాష్ట్రభాష ప్రవీణ పూర్వార్ధ, రాష్ట్రభాష ప్రవీణ పూర్వార్ధ పరీక్షలకు సంబంధించి 34 మందికి గాను నూరుశాతం విద్యార్థులు హాజరయ్యారు. ఆదివారం హయ్యర్ విద్యార్థులతోపాటు లోయర్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.

ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీ

బీచ్‌రోడ్డు: ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ నూతన కమిటీ ఎంపిక శనివారం జరిగింది. ఈ కమిటీలో అధ్యక్షుడిగా నగరానికి చెందిన పైడా కృష్ణప్రసాద్, వైస్ ప్రెసిడెంట్‌గా కేవీఎస్ వర్మ, ఈసీ సభ్యులుగా సుధీర్ ములగడ, కేఆర్‌బీ ప్రకాష్, కె.ఉమార్ రాజా ఎన్నికయ్యారు.

రవణి రాకతో అవని పులకించే...

- అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించిన గిరి పుత్రికకు ఘన స్వాగతం
- థింసా నృత్యాలతో భారీ ర్యాలీ
- స్వగ్రామం రంగసింగిపాడులో పండగ వాతావరణం



రవణికి స్వాగతం పలుకుతున్న ప్రజాప్రతినిధులు,గిరిజనులు,కుటుంబ సభ్యులు..



రంగసింగపాడులో రవణిని సత్కరిస్తున్న ట్రైకర్ చైర్మన్ బుల్లిబాబు

హుకుంపేట: అంధత్వం జయించి, క్రికెట్‌లో ఆల్ రౌండర్‌గా రాణించి స్వగ్రామం చేరుకున్న గిరి పుత్రిక రవణికి శనివారం ఘన స్వాగతం లభించింది. ఇంగ్లాడ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రపంచ క్రీడా పోటీల్లో భారత మహిళ అంధుల జట్టులో ఆడి విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించి, తిరిగి స్వగ్రామం చేరుకున్న ఆమెకు భారీ ఊరేగింపుతో మండల వాసులు స్వాగతం పలికారు. జాతీయస్థాయిలో తమ బిడ్డ ప్రతిభ చూపడంతో అంతులేని ఆనందంతో వారు ఉప్పొంగిపోయారు. హుకుంపేట మండల కేంద్రంలో మండల వాసులు,రాజకీయ పార్టీల నేతలు,ఉద్యోగులు,కుటుంబ సభ్యులు స్థానిక మోదకొండమ్మ ఆలయం నుంచి కామయ్యపేట జంక్షన్ వరకు ఆమెను ఊరేగించారు. జై భారత్, జయహో భారత్ అంటూ నినాదాలు చేస్తూ పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. అనంతరం కామయ్య పేట జంక్షన్‌లో ఉన్న అల్లూరి సీతారామ రాజు,మర్రి కామయ్యల విగ్రహాల వద్ద ఆమె నివాళులర్పించారు. మెరకచింత పంచాయతీ కేంద్రం నుంచి థింసా నృత్యాలతో స్వగ్రామం రంగసింగిపాడు వరకు ర్యాలీగా తీసుకువెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని రవణిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుల్లిబాబు మాట్లాడుతూ గిరిజన పేదకుటుంబంలో పుట్టి, సరిగ్గా కళ్లు కనిపించనప్పటికీ దేశ ప్రజలు గర్వించదగ్గ స్థాయిలో అంతర్జాతీయ క్రికెట్ పోటీల్లో రాణించి బంగారుపతం సాధించడం చాలా సంతోషకరమన్నారు. భవిష్యత్తులో పలు విజయాలు సాధించాలని కోరారు. రవణి మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన నేను ఈ స్థాయిలో ఉంటానని ఏ రోజూ అనుకోలేదని, నా తల్లిదండ్రులు ప్రోత్సాహంతో ఈ స్థాయికి రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపింది. ఈ కార్యక్రమంలో అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు,వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు, వైస్‌ఎంపీపీ సుడిపల్లి కొండలరావు,సర్పంచ్‌లు పద్మకుమారి,సమిడ వెంకటపూర్ణిమ,శాంతికుమారి,ఎంపీటీసీ సభ్యురాలు నైని రజని,నాయకులు వెంకట్, సుబ్బరావు,సదాశివరాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టు పురుగుల పెంపకంతో ఆర్థిక ఆసరా



అవగాహన కల్పిస్తున్న ఏడీ అరుణకుమారి

జి.మాడుగుల: గిరిజన ప్రాంతంలో రైతులు పట్టు పురుగు పెంపకంపై దృష్టి సారించి ఆర్థికాభివృద్ధి సాధించాలని రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ అడిషినల్ డైరెక్టర్ సి.అరుణకుమారి, ఏఎస్సార్ జిల్లా పట్టుపరిశ్రమ శాఖ అధికారి కె.అప్పారావు తెలిపారు. మండలంలో సింగర్భ సచివాలయం పరిధిలో చేపల్లి, కర్నికలంక, కంబాలుబయలు, పొర్లు, వనెల్బ గ్రామాల రైతులకు రాష్ట్ర పట్టుపరిశ్రమశాఖ అధ్వర్యంలో శని వారం పట్టు పురుగుల పెంపకంపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా రాయితీలు అందించి పట్టు రైతులకు తోడ్పాటును అందిస్తామన్నారు. ఉపాధి హామీ పథకం నిధుల గురించివారు వివరించారు. పట్టు పురుగుల పెంపకంపై రైతులకు సూచనలు, సలహాలను అందించారు. పట్టు పరిశ్రమశాఖ అధికారులు ఎ.వి.సాల్మన్‌రాజు, టి.రాజేంద్రప్రసాద్ బాబు, పి.చంద్రజీవన్, డి.సన్యాసి, జి.సన్యాసిరావు, ఎం.రాజారావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు కె.వెంకటరమణ, వి.చిన్నా చారి తదితరులు పాల్గొన్నారు.

పుదుచ్చేరి ఎక్స్‌ప్రెస్‌కు అదనపు హాల్ట్

తాటిచెట్లపాలెం(విశాఖ): ప్రయాణికుల కోరిక మేరకు హౌరా–పుదుచ్చేరి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు తిరువన్నమలై స్టేషన్‌లో తాత్కాలికంగా అదనపు హాల్ట్ కల్పించినట్లు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు. హౌరా–పుదుచ్చేరి(12867) ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 17 నుంచి, పుదుచ్చేరి–హౌరా(12868)ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 20 నుంచి తిరువన్నమలై స్టేషన్‌లో నిలుపుతారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు మార్టులు

- స్త్రీనిధి సొమ్ము స్వాహాపై దర్యాప్తు ముమ్మరం
- డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి



చోడవరంలో మహిళా మార్టును పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి



చోడవరంలో మూతబడిన ఫ్యాషన్ టెక్నాలజీని పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి

చోడవరం: మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని డీఆర్‌డీఏ పీడీ బి.లక్ష్మీపతి తెలిపారు. చోడవరం ఫ్యాషన్ టెక్నాలజీ, కొత్తగా ఏర్పాటవుతున్న చేయూత మహిళా మార్టు దుకాణాలను శనివారం ఆయన పరిశీలించారు. జిల్లాలో తొమ్మిది ఫ్యాషన్ టెక్నాలజీలు ఉండగా, చోడవరంలో కొంతకాలంగా మూతబడిన ఫ్యాషన్ టెక్నాలజీ యూనిట్‌ను తిరిగి తెరిపించి, కుట్టుమిషన్ వచ్చిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇక్కడ తయారు చేసిన దుస్తులను మార్కెట్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు చేయూత మహిళా మార్టులను జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో డ్వాక్రా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్వరలో చోడవరంలో ప్రారంభిస్తామన్నారు. స్త్రీనిధి పథకం సొమ్ము రూ.30 లక్షల వరకూ స్వాహా జరిగినట్టు తమ విచారణలో గుర్తించామన్నారు. రావికమతం మండలం టి. అర్జాపురం, దేవరాపల్లి మండలం వేచలం, చీడికాడ మండలం కోనాం తదితర ప్రాంతాల్లో దుర్వినియోగమైన నిధుల రికవరీకి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని రంగాల్లోనూ మహిళలను అభివృద్ధి చేసి పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. జిల్లాలో డ్వాక్రా మహిళలు తయారు చేసిన దుస్తులు, ఇతర వస్తువుల మార్కెటింగ్ చేయడానికి రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలతోపాటు వివిధ ప్రాంతాల్లోనూ స్టాళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఏటికొప్పాక బొమ్మలకు మార్కెట్‌లో మరింత గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. డీపీఎం సంజయ్‌బాబు, పి. శ్రీనివాసరావు, ఏరియా కో ఆర్డినేటర్ రత్నప్రభ, ఏపీఎం కనకరాజు పాల్గొన్నారు.

రిమాండ్ ఖైదీ పరార్

మహారాణిపేట: కేజీహెచ్ అవుట్ పేషెంట్ (ఓపీ) విభాగం నుంచి ఒక రిమాండ్ ఖైదీ పరారయ్యాడు. సెంట్రల్ జైలులో గంజాయి కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం డొక్కల వారి వీధి నివాసి కలివలస శ్రీనివాసరావు (32)ను శనివారం చికిత్స కోసం కేజీహెచ్ ఓపీ విభాగానికి పోలీసు ఎస్కార్ట్‌తో తీసుకొచ్చారు. శ్రీనివాస్ కొద్ది నెలలుగా యూరిన్ సమస్యతో బాధపడుతున్నాడు. చికిత్స కోసం నిరీక్షిస్తున్న సమయంలో యూరిన్ వస్తోందని వెళ్లి పరారయ్యాడని ఎస్కార్ట్ పోలీసులు చెబుతున్నారు. ఆచూకీ తెలియకపోవడంతో సెంట్రల్ జైలు అధికారులకు తెలియజేశారు. సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ కిషోర్ కుమార్ వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వన్‌టౌన్ సీఐ తెలిపారు.

ఆదివాసీ పోరాటయోధుడు రామచంద్రయ్య

నేడు శరభవరంలో చంద్రయ్య విగ్రహావిష్కరణ





రామచంద్రయ్య విగ్రహం ఏర్పాటు చేసే స్థలం

రాజవొమ్మంగి: మన్యంలో అల్లూరి సీతారామరాజు కంటే ముందు బ్రిటీషు వారికి వ్యతిరేకంగా, గిరిజన, దళిత, పీడిత వర్గాల కోసం పోరాటం జరిపిన విప్లవ యోధుడు, మన్యం పులి ద్వారబంధాల రామచంద్రయ్య. అప్పటి తూర్పు మన్యంలో తొలి స్వాతంత్ర్య సమర యోధుడు చంద్రయ్య. ఆయన చరిత్రను పరిశీలిస్తే... బురదకోటను స్థావరంగా చేసుకొని 1879లోనే బ్రిటీషు వారిపై తిరుగుబాటు లేవనెత్తిన ధీశాలి. ఆ తిరుగుబాటునే బ్రిటీష్ వారు రంప పితూరిగా పేరు పెట్టారని చరిత్ర చెపుతోంది. పులిచింత శాంబయ్య, అంబుల్ రెడ్డి నాయకత్వంలో సామ్రాజ్యవాదుల దోపిడీని చంద్రయ్య అరికట్టారు. ముఠాదారులు, అధికారుల ఆట కట్టించారు. రంపలో మొదలైన పితూరి పోరాటం భద్రాచలం, రేఖపల్లి, గొలుగొండ ప్రాంతాలకు విస్తరించింది. ఇందులో భాగంగా 1879లో అడ్డతీగల పోలీస్‌స్టేషన్‌పై దండెత్తి, ధ్వంసం చేశారు. అదే సమయంలో చంద్రయ్య అనుచరులు 79 మందిని బ్రిటీషు సేనలు కాల్చి చంపాయి. 1880లో చంద్రయ్యను కూడా పోలీసులు కాల్చి చంపారు.

ఉద్యమానికి బీజం పడిందిలా

బ్రిటీష్ వారు సంతలకు వచ్చే అమాయక కోయ యువతులను లైంగికంగా వేధిస్తున్నారన్న వార్తతో రామచంద్రయ్య వారిపై పరామక్రమించాడు. చంద్రయ్య పరాక్రమం చూసి బిత్తర పోయిన బ్రిటీషు సేనలు ఆయనను పట్టుకునేందుకు పన్నాగాలు పన్నారు. అయినా వెన్ను చూపని చంద్రయ్య అటు అశ్వరావుపేట నుంచి ఎల్లవరం వరకు అశేష కోయ ప్రజానీకాన్ని కూడగట్టుకొని ఉద్యమబాట పట్టాడు. శ్రీరామగిరిపైన జరిగిన ప్రధాన పోరాటం, రామచంద్రయ్య పోరాట పటిమ బ్రిటీషు వారికి తెలియజెప్పింది. శ్రీరామగిరి వడ్డిగూడేనికి సమీపంలోని కొండపై తన సైన్యం పితూరిదారులతో స్థావరం ఏర్పాటుచేసుకున్నారు. విషయం తెలుసుకున్న బ్రిటీషు సేనలు కాగడాలు పట్టుకొని కొండను చుట్టుముట్టారు. అక్కడ రామచంద్రయ్యను ఎదుర్కొలేక బ్రిటీషు సేనలు పలాయనం చిత్తగించారు. 1879లో అడ్డతీగల పోలీస్‌స్టేషన్‌పై దాడి జరిపి చంద్రయ్య ఆయుధాలు చేచిక్కించుకొన్నాడు. నెల్లిపూడి గ్రామసమీపాన బురదకోట కేంద్రంగా యువతను చైతన్య పరచి బ్రిటీష్ సైన్యంపై యుద్ధానికి సిద్ధం చేశాడు. బ్రిటీషు వారితో పాటు గిరిజనులను, దళితులను పీడిస్తున్న కిర్లంపూడి తదితర ప్రాంత జమీందారులు వడ్డీ వ్యాపారుల అరాచకాలపై చంద్రయ్య తిరుగుబాటు చేశాడు. విప్లవ రచయిత పడాల రామారావు, ముదిగొండ వీరభద్రమూర్తి వంటి వారు రచించిన పుస్తకాల్లో చంద్రయ్య పోరాటలను పేర్కొన్నారు.ద్వారబంధాల రామచంద్రయ్య సెప్టెంబర్ 10, 1853లో బొబ్బిలిలో జన్మించినట్టు పురాతన పుస్తకాల్లో వెల్లడించారు. తన తల్లి స్వస్థలం శంఖవరం మండలం వెల్లిపూడిలో మేనమామ రవణం రామయ్య సంరక్షణలో పెరిగినట్టు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆ మహానుభావుని విగ్రహాన్ని రాజవొమ్మంగి మండలంల శరభవరంలో ఏర్పాటు చేయడంపై గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రశాంతంగా ముగిసిన ప్రభుత్వ సీఎస్ పర్యటన



అల్లూరి,మన్యం జిల్లాల కలెక్టర్‌లు,అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి



పాడేరు మెడికల్ కళాశాల భవనాల నమూనాను పరిశీలిస్తున్న, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి

సాక్షి,పాడేరు: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి జిల్లా పర్యటన ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం రాత్రి పాడేరు చేరుకున్న సీఎస్ ఇక్కడ పీఎంఆర్‌సీ భవనంలో బస చేశారు. శనివారం ఉదయం కలెక్టరేట్‌కు చేరుకున్న ఆయన అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల అధికార యంత్రాంగంతో అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈరెండు జిల్లాల కలెక్టర్లు సుమిత్ కుమార్, నిశాంత్ కుమార్‌లు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిపై సీఎస్‌కు సమగ్రంగా వివరించారు. అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ఈ రెండు జిల్లాల సమగ్ర అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామని సీఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో వనమహోత్సవాన్ని నిర్వహించి, మొక్కలు నాటారు. తరువాత మెడికల్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. కలెక్టర్లు,ఐటీడీఏ పీవోలు,సబ్‌కలెక్టర్‌లు,అధికారులతో సీఎస్ జవహర్‌రెడ్డి ఫొటోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు జేసీ శివశ్రీనివాస్, పాడేరు, రంపచోడవరం, సీతంపేట, పార్వతీపురం ఐటీడీఏ పీవోలు వి.అభిషేక్, సూరజ్ గనోరే, కల్పనా కుమారి, విష్ణుచరణ్, రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుభం బన్సాల్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

'మట్టి గణపతినే పూజిద్దాం'

అనకాపల్లిటౌన్: మట్టి గణపతినే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..పర్యావరణహితంగా వినాయక చవితి జరుపుకుందాం... ప్రకృతిని పచ్చగా పది తరాలకు అందిద్దాం.. ఈనెల 17వ తేదీన స్థానిక జీవీఎంసీ పెద్ద హైస్కూల్ వద్ద గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టిగణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు క్లబ్ వ్యవస్థాపకుడు కొణతాల ఫణిభూషన్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 3500 మట్టి వినాయక విగ్రహాలు, వినాయక వ్రతకథ పుస్తకాలు, పసుపు, కుంకుమ, పటిక ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు ఆయన చెప్పారు. సుమారుగా 10 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు.

విజయవాడ కనకదుర్గమ్మకు పుసుపు కుంకుమల సమర్పణ



అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులకు పసుపు, కుంకుమ అందజేస్తున్న రమణ

అనకాపల్లిటౌన్ : గవరపాలెంలో సతకంపట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అక్టోబర్ 15 నుంచి దేవీనవరాత్రులు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ వ్యవస్థాపకుడు పి.వి.రమణ అన్నారు. దేవీనవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శనివారం విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులకు పసుపు, కుంకుమ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రుల ముందుగా సుమారుగా 8 సంవత్సరాలుగా విజయవాడ కనకదుర్గ అమ్మవారికి ఆలయం తరపున పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రాలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పి.వెంకట అప్పారావు, సూరిశెట్టి నర్సింగరావు పాల్గొన్నారు.

నేడు సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష

అనకాపల్లిటౌన్ : జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆదివారం ఉదయం 10 గంటలకు నెహ్రూచౌక్‌లో దీక్షా కార్యక్రమం చేపడుతున్నట్టు ఏపీ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ వి.వి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజు స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి నెహ్రూచౌక్ వరకూ ర్యాలీ నిర్వహించి ఒక రోజు దీక్షా కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు ఆయన చెప్పారు. జిల్లాలో సమగ్ర శిక్ష ఉద్యోగులు హాజరు కావాలని ఆయన కోరారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శనివారం 210 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
మొదటి రకం	---	---
రెండో రకం	3,990	4,400
మూడోరకం	3,900	4,050

అనకాపల్లి సినిమాలు

ది నన్	: రాజా
గోవిందా భజగోవిందా	: సత్యనారాయణస్క్రీన్-1
తురుమ్ ఖాన్‌లు	: సత్యనారాయణస్క్రీన్-2
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి	: షిర్డిసాయి
జవాన్	: షిర్డిసాయి
జవాన్	: వెంకటేశ్వర
మిస్టర్ ప్రెగ్నెంట్	: శ్రీసత్య
ఖుషి	: రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్ : జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్త నిధి కేంద్రంలో 55 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఎ పాజిటివ్-10 యూనిట్లు, బి పాజిటివ్-16 యూనిట్లు, బి నెగిటివ్-2 యూనిట్లు, ఓ పాజిటివ్ 21 యూనిట్లు, ఓ నెగిటివ్-2 యూనిట్లు, ఏబీ పాజిటివ్-2 యూనిట్లు, ఏబీ నెగిటివ్-2 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య (9848418400)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్ : ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 291 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 226 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(08924223595)ని సంప్రదించవచ్చు.

ఉప్పు-నిప్పు నిగ్గు తేల్చాలి...

- చట్టానికి ఎవరూ అతీతులు కారు
- స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసు
- చంద్రబాబు అరెస్టును స్వాగతించిన జనం

నలభై ఏళ్ల రాజకీయాల్లో నేను ఉప్పు-నిప్పు... అంటూ ఇన్నాళ్లూ వ్యవస్థలను మ్యానేజ్ చేసి కేసుల నుంచి తప్పించుకున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టు కావడాన్ని జనం స్వాగతిస్తున్నారు. అవినీతి కేసులో చట్టం చేతికి చిక్కిన చంద్రబాబు అరెస్టును రాజకీయ కక్ష సాధింపు అని టీడీపీ కార్యకర్తలు హడావుడి చేస్తూ ఆందోళనలకు దిగడాన్ని తప్పుపడుతున్నారు. చంద్రబాబు జమానాలో జరిగిన అవినీతిపై సమగ్రమైన విచారణ చేసి కఠినంగా శిక్షించాలని అన్ని వర్గాల ప్రజల నుంచి డిమాండ్లు వినవస్తున్నాయి.

వందల కోట్ల దోపిడీ



చంద్రబాబు ఇన్నాళ్లు వ్యవస్థలను తారుమారు చేస్తూ 40 ఏళ్లు రాజకీయంలో నేను నిప్పునంటూ గడిపాడు. గత ప్రభుత్వ హయాంలో లేని కంపెనీలను సృష్టించి వందల కోట్లు దోచుకున్నాడు. ప్రభుత్వం పలు కోణాల్లో విచారణ చేసి బాబు చేసిన దోపిడీలను వెలుగులోకి తీసుకొచ్చి కఠినంగా శిక్షించాలి.

–తోట గణేష్, వ్యాపారి, అనకాపల్లి మండలం శంకరం

కఠిన చర్యలు తీసుకోవాలి



అవినీతి వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. అవినీతిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి.

–కసిరెడ్డి మాణిక్యాలరావు, నరసింగబిల్లి

చట్టానికి చిక్కారు...



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పటి వరకు అవినీతి ఆరోపణలు ఎదుర్కొనడమే గాని అరెస్టు కాలేదు. అవినీతి స్కాంలో దొరికిపోయి తాజాగా అరెస్టు అయ్యారు. చట్ట ప్రకారం అధికారులు కఠిన చర్యలు చేపట్టాలి.

–పెంటకోట రమణ, తాళ్లపాలెం

ఆలస్యంగా ఖరీఫ్ వరినాట్లు



వర్షాలకు పంట భూముల్లో చేరిన నీరు



రోలుగుంటలో ముదిరిన వరి ఆకు



మెరక ప్రాంతాల్లో నాట్లు వేస్తున్న కూలీలు

- వర్షాలతో దమ్ములకు సిద్ధమవుతున్న రైతులు

రోలుగుంట: నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట భూముల్లోను, చెరువుల్లోనూ నీరు చేరుతోంది. దీంతో మండలం రైతాంగం వరి నాట్లు వేసేందుకు సన్నద్ధమవుతున్నారు. వర్షభావ మండలం కావడంతో ఇప్పటి వరకూ భూముల్లో పదును లేక చెరువుల్లో నీరు చేరక ఖరీఫ్ వరిసాగు పనులు ఆలస్యమయ్యాయి. వాస్తవంగా మండలంలో 1,340 హెక్టార్లలో ఖరీఫ్ వరినాట్లు వేయాల్సి ఉంది. ఆయకట్టు చెరువుల వద్ద అనుకూలంగా ఉన్న భూముల్లోను, సాగునీరు అవకాశం ఉన్న కొమరవోలు ఆవ ప్రాంత పల్లపు భూముల్లోను, శరభవరం మల్లమ్మ చెరువు, బుచ్చింపేట పెదచెరువు తదితర ప్రాంతాల్లో ఇప్పటి వరకు 20 శాతం మాత్రమే నాట్లు పడ్డాయి. సాగునీటి వసతి లేక, అనుకూల వర్షాలు లేక వరి నారుమడులు సైతం ఎండిపోయిన పరిస్థితుల నుంచి మోటారు ద్వారా నీటి తడులు వేసుకుని సంరక్షించుకున్నారు. వరినాట్లపై రైతాంగం కలవరం చెందుతున్న నేపథ్యంలో మూడు రోజులుగా వర్షాలు పడి సాగుకు అనుకూలం ఏర్పడింది.

దీంతో మండల వ్యవసాయ శాఖ అధికారుల సూచనలతో దమ్ములకు కొండపాలెం, రోలుగుంట ఆవ సమీపంలోను, కొవ్వూరు చెరువు ప్రాంతంలోను సిద్ధమవుతున్నారు.

మెరక ప్రాంతాల్లో వరినాట్లు

గొలుగొండ: ఇటీవల నాలుగు రోజులు నుంచి కురుస్తున్న వర్షాలకు మెట్ట ప్రాంతాల్లో వరినాట్లు వేయడంలో రైతులు బిజీబిజీగా ఉన్నారు. వర్షాలు సరిగా లేకపోవడతో కొత్తమల్లంపేట, చిన్నయ్యపాలెం, దారపాలెం, నిమ్మగెడ్డ ప్రాంతాల్లోని మెరక భూముల్లో నాట్లు వేయలేదు. ఈ నేపథ్యంలో నాలుగు రోజులు నుంచి కురుస్తున్న వర్షాలతో ప్రస్తుతం నాట్లు వేస్తున్నారు. నాట్లు ఆలస్యం కావడంతో కాస్త దిగుబడులు తగ్గుతాయని రైతులు వాపోతున్నారు.

వాసవీ కన్యకాపరమేశ్వరికి ప్రత్యేక పూజలు

జంపెనలో అమ్మవారికి నోట్లతో అలంకరణ



వాసవీమాతకు పూజలు చేస్తున్న ఆలయ కమిటీ అధ్యక్షుడు మోహన్‌రావు దంపతులు



నోట్ల అలంకరణలో అమ్మవారు

మాడుగుల రూరల్: శ్రావణమాసం సందర్భంగా జంపెనలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం ప్రత్యేక కుంకుమార్చన, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పుట్టా మోహన్‌రావు ఆధ్వర్యంలో 40 ఏళ్లు దాటిన వారికి పాదపూజ చేశారు. అన్నసమారాధన ఏర్పాటు చేశారు. గ్రామస్తులతోపాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన రెండు వేల మంది భక్తులు హాజరై అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా అమ్మవారిని కరెన్సీ నోట్లతో అలంకరించారు. కింతలి-గాదిరాయి వాసవీ క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి అర్జునరావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు మోహన్‌రావు, రీజనల్ చైర్మన్ ఆనపగడ్డ హరి బాబు, జోన్ చైర్మన్ శ్రీనాథు కన్నయ్యశెట్టి, కార్యదర్శి అనపగడ్డ చిన్నయ్య, కోశాధికారి పుట్టా కొండలరావు, శ్రీనాథు సతీశ్, బత్తుల సత్యారావు, పచ్చికూర శ్రీరామూర్తి, పి.నాగరాజు, పైడిరాజు, శ్రీరామూర్తి, రావల బ్రదర్స్, ఆనపగడ్డ సోదరులతోపాటు వాసవీ క్లబ్ సభ్యులు, వనితా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన పాల వ్యాన్

తప్పిన ప్రమాదం



పాల వ్యాన్ ఢీకొట్టడంతో నేలకూలిన విద్యుత్ స్తంభం

బుచ్చెయ్యపేట: పాల వ్యాన్ అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. శనివారం ఉదయం బుచ్చెయ్యపేట బల్క్ మిల్క్ కేంద్రం వద్దకు వస్తున్న విశాఖ డెయిరీ పాల వ్యాన్ అదుపుతప్పి పక్కనున్న స్తంభాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో స్తంభం విరిగిపోయి నేలకూలింది. ఎవరికీ ఎటువంటి ప్రమాదం కాలేదు. స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి సరఫరా నిలిపివేశారు. ఆ శాఖ అధికారులు వచ్చి విరిగిన స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేసి తిరిగి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

నష్టపరిహారం చెల్లించి రోడ్డు విస్తరిస్తాం

నర్సీపట్నం ఆర్డీవో జయరాం



సమావేశమైన ఆర్డీవో జయరాం, మున్సిపల్ కమిషనర్ కనకారావు

నర్సీపట్నం: భూసేకరణ చేసి భవన యజమానులకు నష్టపరిహారం చెల్లించి, మెయిన్ రోడ్డును వందడుగులకు విస్తరిస్తామని ఆర్డీవో హెచ్.వి.జయరాం తెలిపారు. భూసేకరణపై స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కనకారావుతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నర్సీపట్నం మెయిన్ రోడ్డు వందడుగుల విస్తరణపై భూసేకరణ ద్వారా నష్టపరిహారం చెల్లించాలని భవన యజమానులు కోర్టును ఆశ్రయించారన్నారు. భవన యజమానుల అభ్యర్థన మేరకు ల్యాండ్ ఎక్సిజేషన్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఆ మేరకు భూసేకరణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

బీజేపీ విశాఖ జిల్లా ఇన్‌చార్జిగా పుట్టా గంగయ్య

మాడుగుల రూరల్: బీజేపీ సీనియర్ నాయకుడు పుట్టా గంగయ్య విశాఖ జిల్లా ఇన్‌చార్జిగా నియమించారు. ఇప్పటికే ఆయన ఈ పదవిలో కొనసాగుతున్నప్పటికీ పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తిరిగి అన్ని జిల్లాల అధ్యక్షులను పునర్నియమించారు.

దీనిలో భాగంగా జిల్లా ఇన్‌చార్జిగా తనను నియమించినట్లు మాడుగులలో ఆయన శనివారం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈయన సీనియారిటీని గుర్తించి పార్టీ విశాఖ జిల్లా ఇన్‌చార్జిగా కొనసాగించడంపై మాడుగుల నియోజకవర్గ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు వినాయక విగ్రహ ప్రతిష్ట



పూజల కోసం పనులు చేయిస్తున్న సంఘ సభ్యులు

రోలుగుంట: ఈ నెల 18న వినాయక చవితి పురస్కరించుకుని నవరాత్రోత్సవాల కోసం స్థానిక జీవకారుణ్య సంఘం భవనం వద్ద జీవకారుణ్య సంఘం, అనుబంధ సిద్ధి వినాయక సంఘ సభ్యులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

దీనిలో భాగంగా ఇక్కడ భవ నంలో వినాయకుడిని ఆదివారం ప్రతిష్ఠించేందుకు సభ్యులు నిర్ణయించారు. ఈ మేరకు శుక్ర, శనివారాలు సంఘ సభ్యులు తమరాన సతీష్, ఆడారి గణేష్ చోప్రా తదితరులు శ్రమదానంతో అవసరమైన పనులు చేశారు. నేడు జరగనున్న పూజా కార్యక్రమాలకు సంఘ సభ్యులందరూ విధిగా పాల్గొనాలని వారు కోరారు.

రాజీమార్గమే ఉత్తమం



లోక్ అదాలత్ కార్యక్రమంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి గంగరాజు

అనకాపల్లిటౌన్: రాజీమార్గమే రాజమార్గమని సీనియర్ సివిల్‌జడ్జి గంగరాజు అన్నారు. స్థానిక న్యాయ సముదాయంలో శనివారం లోక్‌అదాలత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. న్యాయ సముదాయాల్లో జరిగే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొత్తం 2,345 కేసులు పరిష్కారమయ్యాయి. సివిల్ కేసులు 90, క్రిమినల్ కేసులు 2,255 పరిష్కారానికి నోచుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప, మూడో అదనపు జూనియర్ సివిల్‌జడ్జి విజయలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయి లక్ష్మణ్, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ

రావికమతం: మండలంలోని డోలవానిపాలెంలో 20వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంకు నిర్మాణానికి వైస్ ఎంపీపీ మత్స భవానీప్రసాద్ శనివారం భూమిపూజ చేశారు. టి.అర్జాపురం శివారు గ్రామమైన డోలవానిపాలెంలో ఇంటింటికీ కుళాయిల ఏర్పాటుకు విప్ కరణం ధర్మశ్రీ రూ.29.99 లక్షలు మంజూరు చేయించారు.

ఈ నిధులతో ఇక్కడ తాగునీటి పైపులైన్ల ఏర్పాటు చేయడంతోపాటు 20 వేల లీటర్ల మంచినీటి ట్యాంకు నిర్మించనున్నారు. భూమిపూజ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇల్లపు సన్యాసినాయుడు, రామునాయుడు, రమేష్ నాయుడు, రమణ పాల్గొన్నారు.

దేవస్థానం అభివృద్ధికి కృషి



మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను సత్కరిస్తున్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ సకలా రాజ్యలక్ష్మీ గోవిందరావు

అనకాపల్లిటౌన్: స్థానిక దేమునిగుమ్మం వేంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ చైర్ పర్సన్‌గా నియమితులైన సకలా రాజ్యలక్ష్మీ గోవిందరావు మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను మిందిలోని ఆయన స్వగృహంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. నూతన కమిటీ సభ్యులతో త్వరలో సమావేశం నిర్వహించి దేవస్థానం అభివృద్ధి, భక్తులకు మౌలిక సదుపాయాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం నూతన కమిటీ సభ్యులు శ్రీధరాల కోమలి రామ్మోహనరావు, సూరిశెట్టి చినసన్యాసిరావు, సుంకర వెంకటేశ్వరరావు, ఉమ్మిని పైడిరాజు, రాజాన లక్ష్మీశ్రీనివాసరావు, లింగం అనురాధ, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కడిమిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ పాఠశాలలో ఎకో క్లబ్



ఎకో ఇండియా శిక్షణ శిబిరంలో పాల్గొన్న ఉమ్మడి విశాఖ జిల్లా కో-ఆర్డినేటర్లు, క్లస్టర్ కో-ఆర్డినేటర్లు

అగనంపూడి: ప్రతీ ఉన్నత పాఠశాలలో ఎకో క్లబ్ ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని నేషనల్ గ్రీన్ కోర్ (ఏపీఎన్‌జీసీ) అనకాపల్లి, విశాఖ జిల్లాల కో-ఆర్డినేటర్లు శిష్టు ఖగేశ్వర రావు, బాబూరావు సూచించారు. లంకెలపాలెంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఎకో ఇండియా న్యూఢిల్లీ సహకారంతో ఏపీ ఎన్‌జీసీ విశాఖలో రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించిందన్నారు. ఎన్‌జీసీ జిల్లా కో-ఆర్డినేటర్లు, క్లస్టర్ కో-ఆర్డినేటర్లకు నిర్వహించిన వర్క్‌షాపులో పాఠశాలల స్థాయిలో ఎకో క్లబ్‌లు ఏర్పాటు చేయడం, విద్యార్థులను భాగస్వాములను చేయడం తద్వారా పర్యావరణ హితం కోసం పాటుపడేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ విద్యార్థి ఎకో ఇండియా కార్యక్రమంలో భాగస్వామి అయ్యేలా చేయడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కప్పల ప్రసాద్, విజయనగరం జిల్లా కో-ఆర్డినేటర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

చెర్లోపల కాలువలో పూడికతీత చేపట్టాలి



తుమ్మపాల పంచాయతీ వద్ద చెత్తాచెదారంలో చెర్లోపల కాలువ

అనకాపల్లిటౌన్: మండలంలో తుమ్మపాల పంచాయతీ నుంచి పట్టణ మీదగా చెర్లోపల పంట కాలువలో పూడిక తీతపనులు ప్రారంభించి, రైతులకు సాగునీరు అందిచాలని రైతులు కాంద్రేగుల విశ్వేశ్వరరావు, కొణతాల పవన్, శ్రీను శనివారం ఒక ప్రకటనలో కోరారు. చెర్లోపల కాలువపై ఆధారపడి సుమారుగా 1600 ఎకరాల ఆయకట్టు ఉందని, తుమ్మపాల పంచాయతీ చెత్తాచెదారంతోను, మురుగునీరు కాలువలోకి చొచ్చుకు రావడం వల్ల సాగునీరు సక్రమంగా అందడం లేదని వారు తెలిపారు. చెర్లోపల కాలువ తుమ్మపాల, లక్ష్మీదేవిపేట, కోట్నివీధి, మళ్లవీధి, గవరపాలెం మీదగా తదితర ప్రాంతాల రైతుల ఆయకట్టు తీవ్రంగా నష్టపోతుందన్నారు. కాలువలో చెత్త వేస్తూ ఆక్రమణలకు పాల్పడుతూ శుభ్రం చేయడానికి అవకాశం లేకుండా పోవడం వల్ల సాగునీరు అందక రైతులు ఆందోళన చెందుతున్నారని వారు తెలిపారు. ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకుని కాలువలో పూడికతీత పనులు ప్రారంభించాలని వారు కోరారు.

దేవస్థానానికి తోడపెద్దు అందజేత



సూరిశెట్టి వారి కుటుంబ సభ్యులకు తొడపెద్దును అందజేస్తున్న వి.వి.రమణమూర్తి

అనకాపల్లిటౌన్ : గవరపాలెం చిన్నరామస్వామి దేవస్థానంలో సూరిశెట్టి వారి కుటుంబ సభ్యులకు అనంతపురం జిల్లా నుంచి తీసుకువచ్చిన తొడ పెద్దును శనివారం దేవస్థానం చైర్మన్ వి.వి.రమణ మూర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుమాసాల క్రితం దేవస్థానంలో ఉన్న తొడపెద్దు అనారోగ్య కారణంగా మృత్యువాత పడిందన్నారు.

పూర్వకాలం నుంచి దేవస్థాన ఆవరణలో తొడ పెద్దు ఉండేదని ఆయన చెప్పారు. నిత్యం దేవస్థానం ఆవరణలో తొడపెద్దుకు పూజాకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం నిర్వాహకులు సత్యనారాయణ మూర్తి, మళ్ల సన్యాసినాయుడు, పీలా సోంబాబు, మళ్ల అంజిబాబు పాల్గొన్నారు.

విలీన గ్రామాల్లో విద్యుత్ లైట్ల మరమ్మతులు



నెహ్రూచౌక్ రహదారిలో విద్యుత్ లైట్లు మరమ్మతు పనులు చేస్తున్న జీవీఎంసీ విద్యుత్ విభాగ సిబ్బంది

అనకాపల్లిటౌన్ : జీవీఎంసీ పరిధిలో మరమ్మతులకు గురైన విద్యుత్ లైట్లు తొలగించి, కొత్త విద్యుత్ లైట్లు అమర్చడం జరుగుతుందని జెడ్సీ ఎస్.వెంకటరమణ అన్నారు. పట్టణం, జీవీఎంసీ విలీన గ్రామాల్లో సుమారుగా 250 విద్యుత్ లైట్లు అమర్చినట్టు శనివారం ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో ఎక్కడైన విద్యుత్ లైట్లు వెలగనిచో తమ కార్యాలయంలో విద్యుత్ విభాగం ఏఈని సంప్రదించాలని ఆయన కోరారు. ప్రధాన రహదారుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన లైట్లు బిగించడం వల్ల రాత్రి సమయంలో కాంతి ఎక్కువగా వస్తుందని ఆయన తెలిపారు.

రూ.45 లక్షలతో డ్రైనేజీ పనులు



పూసర్ల వీధిలో డ్రైనేజి నిర్మాణ పనుల నిర్వహణ

కశింకోట: కశింకోట పంచాయతీ పరిధిలో సుమారు రూ.45 లక్షలతో మరికొన్నిచోట్ల అంతర్గత డ్రైనేజి నిర్మించనున్నట్లు వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు తెలిపారు. స్థానిక పూసర్ల వీధిలో డ్రైనేజి నిర్మాణం చేపట్టారు. ఆ పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సమకూర్చిన నిధులతో గతంలో పలుచోట్ల డ్రైనేజి నిర్మించామన్నారు. ఇంకా మిగిలి ఉన్న వీధులో డ్రైనేజి నిర్మించి పూర్తి చేస్తామన్నారు. స్థానిక కళ్లాల దిబ్బ వద్ద రూ. 5 లక్షలతో సామాజిక భవన నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు.

ప్రైవేటు భవనంలోకి ఒమ్మలి పీఏసీఎస్ తరలింపు

మాడుగుల రూరల్: ఒమ్మలి పీఏసీఎస్ భవనం శిథిలావస్థకు చేరడంతో ప్రైవేటు భవనంలోకి శనివారం తరలించారు. ఈ భవనంలో సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి బొద్దాపు భాస్కరరావు కొబ్బరికాయ ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు పత్రె రాము నాయుడు, సీఈవో నందారపు వెంకటరమణ, వార్డు సభ్యులతోపాటు పూసర్ల బుజ్జి, దొర పాల్గొన్నారు.

సచివాలయ భవన ప్రారంభోత్సవం నేడు

దేవరాపల్లి: స్థానిక గ్రామ సచివాలయం -2 భవనాన్ని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు ఆదివారం ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి తెలిపారు. ముందుగా నూతన భవనం వద్ద పూజలు చేసి అనంతరం రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి హాజరవుతారన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, దిబ్బపాలెం

ఆర్.సి.నెం. 8/2023 / తేది.05-09-2023

వేలం ప్రకటన

అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలం, దిబ్బపాలెం గ్రామ పంచాయతీకి సంబంధించిన కురువుల చెరువులో చేపలు పట్టుకొనుటకు వేలం పాట, ఫసలి కాలం తేది. 7/2023 నుండి 30-06-2025 సంవత్సరమునకు చేపలు పట్టుకొను హక్కునకు గాను తే.13-09-23 దిన బుధవారం ఉదయం 11 గం॥లకు దిబ్బపాలెం గ్రామ సచివాలయం నందు బహిరంగ వేలం నిర్వహించబడును. కావున పాటలో పాల్గొనదలచిన వారు రూ.30,000/-లు ప్రథమ ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను. పూర్తి వివరములకు గ్రామ పంచాయతీ కార్యాలయం నోటీస్ బోర్డులో వేలం ప్రకటన నోటిఫికేషన్ చూసి గాని, కార్యాలయం పనివేళలలో ఈ దిగువ సంతకందారుని సంప్రదించి గాని తెలుసుకొనగలరు.

గ్రామ పంచాయతీ కార్యదర్శి
దిబ్బపాలెం, అచ్యుతాపురం మండలం

క్షణికావేశంతో ఊహించని నష్టం

- చిన్నచిన్న కారణాలతోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్న బాధితులు
- నేడు ప్రపంచ ఆత్మహత్యా నివారణ దినం



మహారాణిపేట : చదువులో వెనుకబడి పీఎంపాలెం పోలీసుస్టేషన్ పరిధిలో ఒక విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం కరకం గ్రామానికి చెందిన మీసాల రమ్య (16) విశాఖలో బోయిపాలెం ఎస్ఆర్‌వి హాస్టల్లో ఉంటూ చదువుకుంటోంది. ఆమెతో పాటు మేనత్త కూతురు కూడా అదే కాలేజీలో చదువుతోంది. ఈమెతో పాటు ఇతర విద్యార్థుల కన్నా రమ్య చదువులో వెనుకబడింది. దీంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. అలాగే దొండపర్తి రామాలయం వద్ద నివసిస్తున్న దల్లి రాజేష్ ఈనెల 4న ఆత్మహత్యకు పాల్పడినట్టు నాల్గో పట్టణ పోలీసులు తెలిపారు. జీవితం మీద విరక్తి చెంది చనిపోయినట్టు పోలీసులు భావిస్తున్నారు. నగరంలో సరాసరి రెండు రోజులకు ఒక ఆత్మహత్య కేసు నమోదు అవుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. కమిషనరేట్ పరిధిలో చిన్నచిన్న కారణాలతో పలువురు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఎక్కువ మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కుటుంబ సమస్య గాని, విద్యాపరమైన సమస్య గాని, ఆఫీసులో సమస్య వల్ల కానీ ఇటీవల ఎక్కువ మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలాగే మానసిక అనారోగ్యం గలవారు, మాదక ద్రవ్యాలకు బానిస అయిన వారు, లైంగిక హింసకు గురైన వారు, ఉద్రేకం, దూకుడు స్వభావం కలిగిన వారు ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు ప్రయత్నం చేసే అవకాశం ఉంది. ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా సుమారు 7 లక్షల మంది ఆత్మహత్యల ద్వారా నిండు జీవితాన్ని ముగించుకుంటున్నారని ఒక అంచనా. వీటిలో నాల్గో వంతు భారత దేశంలోనే జరుగుతున్నాయని సర్వేలు చెబుతున్నాయి.

మానసిక వైద్యుడే మందు..



ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన ఉన్న వారు మానసిక వైద్యుడిని కలిసేలా ప్రోత్సహించాలి. వారు బాధితుల సమస్య తెలుసుకుని వారి ప్రయత్నాన్ని నివారించగలుగుతారు. ఆత్మహత్య ఆలోచనలు పదేపదే వస్తున్నప్పుడు కౌన్సెలింగ్, మందుల ద్వారా నయం చేయడానికి వీలు ఉంది. ఆత్మహత్య లేదా దిగులు వంటి లక్షణాలను గుర్తించడం, ఆత్మహత్య కోసం లేదా చావుల కోసం పదే పదే ప్రస్తావించే వారి పట్ల ప్రత్యే శ్రద్ధ చూపాలి. ఇలాంటి వారిని ఒంటరిగా వదలకపోవడం మంచిది.

– డాక్టర్ కారెడ్రి వెంకట రామిరెడ్డి
సూపరింటెండెంట్, ప్రభుత్వ మానసిక వైద్యశాల, విశాఖపట్నం

భక్తిశ్రద్ధలతో వ్రతాలు

మోతుగూడెం: మోతుగూడెం కోదండ రామస్వామి ఆలయంలో అన్నవరం దేవస్థానం వారి ఆధ్వర్యంలో సామూహిక వ్రతాలను భక్తిశ్రద్ధలతో శనివారం నిర్వహించారు. సత్యదేవుని రథం ద్వారా రెండు రోజులుగా మోతుగూడెం, డొంకరాయి, మారుమూల ప్రాంతాల్లో రథం ద్వారా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజినీర్ వెంకటేశ్వరరావు దంపతులు వ్రతాల్లో పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank — ద్వారకానగర్ బ్రాంచ్ (2424)

ద్వారకానగర్, విశాఖపట్నం-530016
☎ 0891-2547985, 8331015611

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత(లు): [illegible]

తేది: 08-09-2023, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I

డి. నెం. 9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం [illegible]

Movable: మెషినరీ వివరములు: 1. 52" Paper Corrugation Machine With Motor, 2. 52" Corrugation Machine with attachment with Sheet pasting + Conveyor belt + Heating Blower + Cutting Machine, 3. 32" Lamination Machine with 2 HP Motor, 4. 65" Creasing Machine with Motor, 5. Paper Plate Machine with Motor + 4 Diles, 6. 24" Cutting Machine with motor + 6 Roll Stand.

తేది: 05.09.2023, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

వినోద్ బాలుకు 'సురా' పురస్కారం

సీతంపేట: హేతువాది పేరిచర్ల సుబ్బరాజు(సురా) సామాజిక సేవా పురస్కారం 2023 సంవత్సరానికి సోషల్ వర్కర్ ఉడుముల వినోద్ బాలుకు ప్రదానం చేశారు. సావిత్రీభాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ గూడూరు సీతామహాలక్ష్మి అధ్యక్షతన శనివారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా పురస్కారం, రూ.25 వేల నగదును ఆయనకు అందించారు. ఈ సందర్భంగా సీతామహాలక్ష్మి మాట్లాడుతూ రక్తదాన ఉద్యమకారుడు, 937 రక్తదాన శిబిరాలు నిర్వహించి, 52 వేలకు పైగా యూనిట్ల రక్తాన్ని సేకరించి వేలాది మంది ప్రాణాలు నిలిపిన వినోద్ బాలుకు సురా పురస్కారం ప్రదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. బాలు చేస్తున్న కృషికి ఇప్పటికే యూత్ సర్వీసెస్ అవార్డు, ఛత్రపతి అవార్డు, ఆపద్బాంధవుడు, యంగ్ డైనమిక్ పర్సన్, భారత రక్త బంధు పురస్కారం వంటి ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు వరించాయని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ ట్రస్టీ కె.బాబూరావు, రచయితలు అనిశెట్టి రజిత, కె.ఎస్.మల్లీశ్వరి, రిటైర్డ్ ప్రొఫెసర్ పేటా బాబివర్ధన్, సరిగమ సంగీత సంస్థ ఫౌండర్ ఎస్.కోటేశ్వరరావు, ట్రస్టు ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.



పురస్కారం అందుకుంటున్న సోషల్ వర్కర్ వినోద్ బాలు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — Union Bank of India

అసెట్ రికవరీ బ్రాంచి
డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావు పేట, విశాఖపట్నం-530001, ఫోన్ : 0891-2537792/82, మొబైల్ : 93245 17291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

స్థిర / చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది. 26-09-2023న "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి, ఋణగ్రహీత / హామీదారులకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ అస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం : 26-09-2023, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

(1) ఋణగ్రహీత పేరు : (1) మెసర్స్ శ్రీజ మెటల్ శాండ్ ఎల్ ఎల్‌పి, 15-7-8, బాలాజీ కాస్టల్, ఫ్లాట్ నెం. 503, 5వ అంతస్తు, ఎయు ఉమెన్స్ హాస్టల్ ఎదురుగా, జిల్లా పరిషత్ జంక్షన్, కృష్ణానగర్, విశాఖపట్నం-530002. (2) శ్రీ పిల్లా వెంకట రమణబాబు, తండ్రి సూర్య జనార్ధనరావు, డోర్ నెం. 15-12-34/1, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (డిజిగ్నేటెడ్ పార్టనర్) (3) శ్రీ పిల్లా సూర్య జనార్ధనరావు, తండ్రి లేటు పదమటయ్య నాయుడు, డోర్ నెం. 15-12-34/2, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (పార్టనర్) (4) శ్రీ పిల్లా వీర శివకిషోర్, తండ్రి సూర్య జనార్ధనరావు, డోర్ నెం. 15-12-34/2, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (పార్టనర్), (5) శ్రీమతి శర్రి లలిత శివజ్యోతి, భర్త అప్పారావు, ఫ్లాట్ నెం. 310, శోభ పావని అపార్ట్‌మెంట్స్, 1-9-1114 నుండి 1117, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఎదురుగా, విద్యానగర్, హైదరాబాద్-500044 (పార్టనర్) (6) శ్రీమతి పిల్లా పద్మ పైడిరాజు, భర్త జయకృష్ణ, డోర్ నెం. 11-4-7/4, దస్‌పల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు ఎదురుగా, వాల్తేర్ మెయిన్ రోడ్, విశాఖపట్నం (పార్టనర్) (7) శ్రీమతి పిల్లా రామ లక్ష్మి, భర్త పిల్లా వెంకటరమణబాబు, డోర్ నెం. 15-12-34/1, నిదానం దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002

తేది.30-06-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 14,14,76,901.49 పై॥లు (అక్షరములా పద్నాలుగు కోట్ల పద్నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల తొమ్మిది వందల ఒక్క రూపాయి నలభై తొమ్మిది పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు

స్థిరాస్తి వివరములు : 1) విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి, గవరపాలెం, సతకంపట్టు, 21వ వార్డు, ఎస్.నెం. 466, డి.నెం. 18-1-35 కలిగిన 62.66 చ॥గ॥లలో మొత్తం బిల్టప్ ఏరియా 77.70 చ॥మీ॥లతో కూడిన నాలుగు అంతస్తుల (జి.ఎఫ్+3 అంతస్తులు) ఆర్‌సిసి భవనం. ఆస్తికి హద్దులు : ఉత్తరం : సతకంపట్టు రోడ్, దక్షిణం : 5 అడుగుల వెడల్పు రోడ్, తూర్పు : పీల సూకరాజు గారి యొక్క ప్రహరీ గోడతో కూడిన ఇల్లు, పడమర : రివాజుగంత.

రిజర్వు ధర : రూ॥ 33,30,000/- (అక్షరములా ముప్పై మూడు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ॥ 3,33,000/- (అక్షరములా మూడు లక్షల ముప్పై మూడు వేలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 50,000/- (అక్షరములా యాభై వేల రూపాయలు మాత్రమే)

2) విశాఖపట్నం జిల్లా, చోడవరం సబ్ డిస్ట్రిక్ట్, రావికమతం మండలం, గొంప గ్రామం & గ్రామ పంచాయితీ, సర్వే నెం.1లో ఎకరా 6.25 సెంట్లు లేదా 31460 చ॥గ॥ల ఫ్యాక్టరీ భూమి. ఆస్తికి హద్దులు (స్థలం) : ఉత్తరం : రాస్తా, దక్షిణం : ఖాళీ భూమి, తూర్పు : గోర్ల మరియు మెట్ల భూమి సర్వే నెం.4, పడమర : ఖాళీ భూమి.

రిజర్వుధర : రూ॥ 1,38,00,000/- (అక్షరములా ఒక కోటి ముప్పై ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ॥ 13,80,000/- (అక్షరములా పదమూడు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 1,50,000/- (అక్షరములా ఒక లక్ష యాభై వేల రూపాయలు మాత్రమే)

3) విశాఖపట్నం, రావికమతం, గొంప గ్రామంలో ఎల్ఎల్‌పికు చెందిన అన్ని రకముల పరికరాల ప్లాంట్ మరియు మెషినరీ ఆస్తుల వివరములు ఈ క్రింది విధంగా పేర్కొనబడినవి.

S. No.	Description & Purpose	Quantity in MT/No's
1	Rock Breaker Assy (HSN 8431) Part No. JSB81	2 Nos
2.	MMR Make Model Quarry Drill Master RD-4 a)FD-4 Hammer-1 No. b)4 ½ dia button bits-2 Nos c)Drill Tube 3 mtr long-3 Nos d)Drill Tube 2mtrs long-1 No e)Hose pipe-30 mtrs with end fittings f)Spanner set and toolbox with accessories	1 lot
3.	CPS-450-200 port. Air Compressor coupled with Leyland Engine Model ALUWo6DTi	
4.	Nordberg Nordwheeler three stage mobile crushing & Screening Plant model NW 106 1.Primary Mobile Crushing Unit (NW106) consisting of: a) TK 11-42-2V Vibrating Feeder within built scalp deck & Frequency Convertor b) Feed Hopper-9, cubic meter capacity c) Jaw Crusher model C106 with Squirrel cage Electric Motor of 110 KW d) GSB conveyor 18m length	1 No. 1 No. 1 No. 1 No.
	2. Secondary Mobile Crushing Unit NW220 GPD consisting of: a). DS1855 IV Deck vibrating Screen b). Cone Crusher model GP220 Extra Coarse with Squirrel Cage Electric motor of 200 kw c). Conveyors & Structures for above Crushing Plant	1No. 1 No. 1 No.
	3. Tertiary Mobile crushing Unit NW7150C consisting of: a). CVB 1855 IV Deck Vibrating Screen b). Barmac Vertical Shaft Impactror model B7150E with Squirrel cage Electric motor of 150*2 No c) Conveyors & structures for above Crushing Plant d). Surge Bin Hoppers of 20m3 volume, Feeders VMO 20/10 with variable Frequency Drive (2 sets) e). metal Detector f). Electrical, Control panels, Independent Transportation Units for above Primary, Secondary & Tertiary Crushers etc.	
5	Electric Equipment: a). 1000 KVA, 11/433V, OLTC b). 11 KVA Line Material	
	c). Supply of 11 KV .0 PCVCB, Supply of control relay panel, 24V DC Battery Charger d). Basic Assambely Feeder VMO017.5*8, Electric Cables, Complete Set Hardware e). 3.5 Core Aluminum Armoured Cable	
6	Lorry Weigh Bridge Capacity: 1,00,000 Kg. Platform Size: 18*3 M, Pit-Mounted Model	
7.	Electrical Horizontal Hummer Screen Equipment's	1 No
8.	Supply and erection of AAC Cable of 6km line, Bay Extension (33/11KV Sub Station) and MIS	1 No
9.	Steel Supporting Structure/Cables	

రిజర్వుధర : రూ॥ 7,91,10,000/- (అక్షరములా ఏడు కోట్ల తొంభై ఒక్క లక్ష పది వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ॥ 79,11,000/- (అక్షరములా డెబ్బై తొమ్మిది లక్షల పదకొండు వేల రూపాయలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 8,00,000/- (అక్షరములా ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)
వేలం సమయం : మ॥ 12గం॥ల నుండి 5గం॥ల వరకు సంప్రదించవలసిన బ్రాంచి అధికారి ఫోన్ నెం. : 8885633345

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : www.mstcecommerce.com
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిగణించబడును.

తేది.: 08-09-2023 — అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
ప్రదేశం : విశాఖపట్నం — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి

నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా రేపు

కంచరపాలెం: ఈ నెల 11న ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా–2023 నిర్వహించనున్నట్లు ప్రభుత్వ నరవ ఐటీఐ ప్రిన్సిపాల్ బి.విజయలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంచరపాలెం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ నరవలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి ఈ మేళా జరుగుతుందని తెలిపారు. ఐటీఐల్లో వివిధ కోర్సులు పూర్తి చేసి అప్రెంటిస్ పూర్తి చేయని వారు, ఆర్ అండ్ ఏసీ, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్స్ ట్రేడులు పూర్తి చేసిన అభ్యర్థులు అప్రెంటిస్ షిప్ మేళాకు అర్హులన్నారు. 15 జాతీయ స్థాయి కంపెనీల ప్రతినిధులు మేళాలో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కంచరపాలెం నరవ ఐటీఐలో ఉదయం 10 గంటలకు నేరుగా బయోడేటా, ధ్రువ పత్రాలతో హాజరు కావాలని కోరారు.

శ్రీవారి ఆలయానికి పోటెత్తిన భక్తులు

కొమ్మాది: రుషికొండలోని శ్రీమహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. వేకువజామున సుప్రభాత సేవ అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెలా రెండో శనివారం శ్రీవారి లడ్డు ప్రసాద విక్రయాలు కొనసాగించారు. ఏర్పాట్లను ఆలయ ఏఈవో జగన్మోహనాచార్యులు పర్యవేక్షించారు.



అన్నదానం చేస్తున్న శ్రీవారి భక్తులు

అర్చకులకు వంశపారంపర్య హక్కు

రాష్ట్ర దేవదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ

మహారాణిపేట: దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు వంశపారంపర్య హక్కు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీన్ని సంబంధిత దేవాలయాల్లో తప్పనిసరిగా అమలు చేయాలని రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ కమిషనర్ ఎస్.సత్యనారాయణ ఆదేశించారు. టర్నర్ సత్రం ఆవరణలోని దేవదాయ శాఖ ఉప కమిషనర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర జిల్లాల అధికారుల సమీక్షలో ఆయన మాట్లాడారు. అర్చకులు, దేవాలయ ఆస్తుల పూర్తి వివరాలను 38, 43 రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. అర్చకులకు వంశపారంపర్య హక్కు కల్పించినందున ఆయా రిజిస్టర్లలో పూర్వపరాలు నమోదు చేయాలని సూచించారు. రూ.5 లక్షలలోపు ఆదాయం ఉన్న ఆలయాల నిర్వహణకు సంబంధించిన దరఖాస్తులు కమిషనర్‌కు పంపాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి స్కీం కింద బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నిర్మిస్తున్న ఆలయాల పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రతీ ఆలయానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నామన్నారు. కామన్ గుడ్ ఫండ్ కింద చేపడుతున్న అభివృద్ధి పనుల విషయమై జాప్యం చేయరాదన్నారు. ఆలయాలు, చౌల్ట్రీ ఆస్తుల లీజుకు సంబంధించి నిబంధనలు పాటించాలని, 11 ఏళ్ల లీజుకు ఇస్తే ఖచ్చితంగా పేపర్ నోటిఫికేషన్ ఇవ్వాలని వెల్లడించారు. ఆలయాలు, చౌల్ట్రీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధూప, దీప, నైవేద్యం స్కీమును పక్కాగా అమలు చేయాలని తెలియజేశారు. సమావేశంలో దేవదాయ ధర్మదాయ శాఖ ప్రాంతీయ కమిషనర్ సురేష్ బాబు, ఉప కమిషనర్ ఎన్.సుజాత, సహాయ కమిషనర్లు కె.శిరీష, చంద్రశేఖర్, అన్నపూర్ణ, డీవీవీ ప్రసాద్, కార్యనిర్వహణాధికారులు, ఇన్‌స్పెక్టర్లు, దేవాలయ సిబ్బంది, అర్చక సంఘం నాయకులు శింగారాచార్యులు, పద్మనాభ పండా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

క్రికెటర్ ఈశ్వర్‌కు నివాళి

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెంలోని సీఎస్ఆర్ కల్యాణ మండపంలో శనివారం క్రికెటర్ల సహాయక ఆటగాడు సోముదల ఈశ్వర్ సంతాప సభ జరిగింది. రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు అంతర్జాతీయ క్రికెటర్లతో ఈశ్వర్‌కు ఉన్న అనుబంధాన్ని టీవీ స్క్రీన్‌పై తిలకించారు. మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి, జాతీయ క్రికెటర్లు జ్ఞానేశ్వర్, శ్రావణ్‌కుమార్, ఏఎంసీ ఫౌండర్ రితేష్, ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోగాది సన్యాసిరావు తదితరులు ఈశ్వర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.



ఈశ్వర్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే చింతపూడి వెంకట్రామయ్య

కొనసాగుతున్న రైళ్ల రద్దు

తాటిచెట్లపాలెం: దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఆధునికీకరణ పనుల కారణంగా విశాఖ నుంచి, విశాఖ మీదుగా ప్రయాణించే పలు రైళ్లను మరికొంతకాలం రద్దు చేస్తున్నట్లు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు. ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు రాజమండ్రి–విశాఖపట్నం–రాజమండ్రి(07466 /07467) పాసింజర్ స్పెషల్, గుంటూరు–విశాఖపట్నం(17239) సింహాద్రి ఎక్స్‌ప్రెస్, ఈ నెల 12 నుంచి 18 వరకు విశాఖపట్నం–గుంటూరు (17240) సింహాద్రి ఎక్స్‌ప్రెస్, ఈ నెల 11, 12, 13, 15, 16 తేదీల్లో విశాఖపట్నం–విజయవాడ–విశాఖపట్నం (22701/22702) ఉదయ్ డబుల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు. మిగిలిన రైళ్లు యథావిధిగా నడుస్తాయని అధికారులు వెల్లడించారు.

కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I

డి. నెం. 9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[illegible] ... 10.04.2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని 08-09-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత / హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్, నాయుడుతోట బ్రాంచ్ వారికి తేది. 31.08.2023 నాటికి చెల్లించవలసిన బకాయి 6,83,515.79 (అక్షరాల ఆరు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల పదిహేను రూపాయలు మరియు డెబ్బై తొమ్మిది పైసలు) + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
విశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, విశాఖపట్నం గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్, శ్రీనివాస నగర్, వేపగుంట గ్రామం, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 1086443141, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ నెం. 1163272169 000018, ఎస్.నెం. 172/A, డి.నెం. 22-97 గల 152.44 చ॥గ॥ లేదా 127.459 చ॥మీ॥ స్థలం మరియు అందులోని 300 చ॥అ॥ ఏసిసి షీట్ షెడ్. హద్దులు: తూర్పు: ధాత యొక్క ఆస్తి, దక్షిణం: 20 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఇతరుల ఆస్తి, ఉత్తరం: శర్రి బంగారయ్య స్థలం

తేది: 08.09.2023, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — కూర్మన్నపాలెం బ్రాంచ్ (2991)

డి నెం.31-11-4/1/1, శాతవాహననగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046.

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్), కూర్మన్నపాలెం బ్రాంచ్ వారికి ఋణగ్రహీత: శ్రీమతి ఉషా మానువర్తి, భర్త: లేటు ఎమ్ ఈశ్వరరావు మరియు శ్రీ గొడగాల భాస్కరరావు, తండ్రి: గొడగాల రామదాసు వారు తేది 31.08.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 27,69,684.87 (అక్షరాల ఇరవై ఏడు లక్షల అరవై తొమ్మిది వేల ఆరు వందల ఎనభై నాలుగు రూపాయలు మరియు ముప్పై ఏడు పైసలు) + వడ్డీ మరియు ఖర్చులు కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, రీజనల్ ఆఫీస్-1, విశాఖపట్నం అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని 28.09.2023 వ తేదీన "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 28.09.2023, ఉ॥ 11.00 గం.లకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరాబ్యాంక్, కూర్మన్నపాలెం బ్రాంచ్ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0002991కు తేది: 27.09.2023, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోపాలపట్నం ఎస్.ఆర్.ఒ. పరిధి, గోపాలపట్నం గ్రామం, హరిజనకాలనీ, అసెస్‌మెంట్ నెం. 121228, డి.నెం. 3-60, సర్వే నెం. 44 నందు 128 చ॥గ॥లు లేదా 107.025 చ॥మీ॥ల స్థలంలోని ప్రతి అంతస్తుకి 720 చ॥అ॥లు విస్తీర్ణంతో గ్రౌండ్ + 1వ అంతస్తు + 2వ అంతస్తు కలిగిన రెసిడెన్షియల్ ఇల్లు యావత్తు. హద్దులు: ఉత్తరం: సి. నరసింగరావు యొక్క ఇల్లు, దక్షిణం: 15 అ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు: ఎమ్ శ్రీనివాసరావు మరియు వై లక్ష్మి ప్రసన్న యొక్క ఇల్లు, పడమర: ఎస్. రుష్వరరావు, ఎస్. నాగేశ్వరి మరియు కె. శంకరరావు గార్ల ఇల్లు.

రిజర్వు ధర: రూ. 43,20,000/-   ధరావత్తు సొమ్ము: రూ. 4,32,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, కూర్మన్నపాలెం బ్రాంచ్, సీనియర్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ నెం: 8331015620,0891-2547984.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ కెన్‌బ్యాంక్ కంప్యూటర్ సర్వీసెస్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://indianbankseauction.com మొబైల్: 9444805621.

తేది: 08.09.2023, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — డాబాగార్డెన్స్ బ్రాంచ్ (0620), డాబాగార్డెన్స్

విశాఖపట్నం-530020. ఫోన్: 0891-2547927

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, విశాఖపట్నం డాబాగార్డెన్స్ బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): M/s ఎస్ ఆర్ మెడికల్ స్టోర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రైయిటర్: శ్రీ గిడుతూరి వెంకట సూర్య భాస్కరరావు, తండ్రి: ఎర్రిబాబు మరియు హామీదారు(లు): 1. శ్రీ గిడుతూరి హరి శివ సంతోష్, తండ్రి: ఎర్రిబాబు, 2. శ్రీమతి గిడుతూరి కళ్యాణి, భర్త: ఎర్రిబాబు గార్లు చెల్లించవలసిన బకాయి రూ.14,67,822 (అక్షరాల పద్నాలుగు లక్షల అరవై ఏడు వేల ఎనిమిది వందల ఇరవై రెండు రూపాయలు) + తేది. 31.10.2022 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలను కలిపి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ విశాఖపట్నం డాబాగార్డెన్స్ బ్రాంచ్ అధీకృత అధికారిచే సూచనప్రాయంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేదీ 10.10.2023 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 10.10.2023, ఉ॥ గం. 10.30 ని.లకు
ధరావత్తు సొమ్మును సమర్పించుటకు ఆఖరి తేది: 09.10.2023, సా॥ 5.00 గం.ల లోపు

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
విశాఖపట్నం జివిఎంసి పరిధి, విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, తగరపువలస గ్రామం, సత్యనారాయణపేట, బ్లాక్ నెం. 46, వార్డు నెం. 10, ఎస్.సి. నెం. 000161, గ్రౌండ్ మరియు 1వ అంతస్తు, అసెస్‌మెంట్ నెం. 1089007906, సర్వే నెం. 42/2, డోర్ నెం. 6-45-178, మొత్తం 179.166 చ॥గ॥ లేదా 150.4994 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 89 చ॥గ॥ స్థలంతో 1వ అంతస్తు విస్తీర్ణం 1612.55 చ॥అ॥ కలిగిన ఆర్‌సిసి ఇల్లు. హద్దులు: తూర్పు: 5 అ॥ రోడ్డు మరియు మీసాల అప్పారావు ఇల్లు, దక్షిణం: 20 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: గిడుతూరి మోహన్ రావు ఇల్లు, ఉత్తరం: షేక్ మదీనా ఇల్లు.

రిజర్వు ధర: రూ. 68,05,000/-   ధరావత్తు సొమ్ము: రూ. 6,87,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, డాబాగార్డెన్స్ బ్రాంచ్, చీఫ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ల్యాండ్ లైన్ నెం. 0891-2547928, మొబైల్ నెం.8331015624, 9948705141.

తేది: 04.09.2023, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

అవినీతి బాబుకు శిక్ష తప్పదు

- వచ్చే ఎన్నికల్లో సానుభూతి కోసమే టీడీపీ డ్రామాలు
- మీడియా సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర


మీడియాతో మాట్లాడుతున్న సుభద్ర

సాక్షి, విశాఖపట్నం: స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అవినీతికి పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు శిక్ష తప్పదని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర అన్నారు. ఈ కుంభకోణం నుంచి ఆయన తప్పించుకోలేరన్నారు. శనివారం ఆమె తన బంగ్లాలో మీడియాతో మాట్లాడారు. చట్టం ముందు అంతా సమానమేనని చెప్పారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై తప్పుడు విధానాలకు పాల్పడవద్దని అప్పటి సీఎస్ సహా ఐఏఎస్ అధికారులు సూచించినా పట్టించుకోలేదన్నారు. 14ఏళ్ల తన పాలనలో చంద్రబాబు అవినీతి, అక్రమాలకు పాల్పడినందు వల్లే ఆయన అరెస్టు కావలసి వచ్చిందన్నారు. చంద్రబాబు అరెస్టుతో టీడీపీ నేతలు లబ్ధి పొందాలని చూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో సానుభూతి కోసమే డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. తప్పు చేస్తే 75 ఏళ్ల వ్యక్తిని అరెస్టు చేయకూడదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్టులో ఎవరి కుట్ర లేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రమేయం లేదన్నారు. బాబు మోసమే ఆయన్ని అరెస్టు చేయించిందన్నారు. తన అరెస్టు గురించి చంద్రబాబుకు ముందే తెలుసని, అందుకే ఆ విషయాన్ని మూడు రోజులుగా సభల్లో చెబుతూ వచ్చారని గుర్తు చేశారు.

అడ్డంగా దొరికిపోయిన బాబు..

స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ అన్నారు. ఈ స్కాంలో ఆయన రూ.371 కోట్ల అవినీతికి పాల్పడినట్టు ఆధారాలతో సహా నిరూపణ అయిందన్నారు. అరెస్టు అనంతరం హెలికాప్టర్‌లో విజయవాడకు తరలించేందుకు ప్రభుత్వం సిద్ధమైనా రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలన్న ఉద్దేశంతో రోడ్డు మార్గాన్ని చంద్రబాబు ఎంచుకున్నారని విమర్శించారు.

దేశంలోనే అతిపెద్ద కుంభకోణం చంద్రబాబు 'స్కిల్' స్కాం

ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



సాక్షి, విశాఖపట్నం: చంద్రబాబు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం దేశంలోనే అతిపెద్ద కుంభకోణమని, రూ.371 కోట్లు ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసి అవినీతికి పాల్పడిన ఆయన జైలు శిక్ష అనుభవించక తప్పదని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు హైదరాబాద్ వదిలి రాత్రి రాత్రే విజయవాడకు వచ్చేశాడు. ఒకటి కాదు గతంలో చంద్రబాబు చేసిన అనేక స్కాంల్లో ముందస్తు స్టేలు తెచ్చుకుని తప్పించుకు తిరుగుతున్నాడన్నారు. ఈరోజు చంద్రబాబు అరెస్ట్ చేయడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇలాంటి అవినీతికి పాల్పడిన వ్యక్తికి కఠినంగా శిక్షించాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అందరూ కోరుకుంటున్నారు.

చంద్రబాబు అవినీతిని ప్రశ్నించవా..?

దగ్గుబాటి పురందేశ్వరి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలా..? లేదంటే బాబు జనతా పార్టీకి అధ్యక్షురాలా..? ప్రజలకు సందేహం కలుగుతోందని వరుదు కల్యాణి అన్నారు. అవినీతికి పాల్పడి అడ్డంగా దొరికిపోయిన తన మరిది చంద్రబాబుని కాపాడడం కోసం ఎందుకు అంత తాపత్రయ పడిపోతున్నావమ్మా..? అని ప్రశ్నించారు. మీ మరిది గతంలో నీకు, మీ కుటుంబానికి చేసిన అన్యాయం మరిచిపోయి.. కపటప్రేమ ఎందుకు వలకపోస్తున్నావని విమర్శించారు. ఇక దత్త పుత్రుడు పవన్ కల్యాణ్ మీడియా ముందుకు వచ్చి.. చంద్రబాబును అడ్డగోలుగా అరెస్ట్ చేశారని నీతి వాక్యాలు మాట్లాడుతున్నారన్నారు. అవినీతిని ప్రశ్నిస్తా..? కడిగి పారేస్తా..? అని చెప్పుకునే మీరు చంద్రబాబు చేసిన అవినీతిని ఎందుకు ప్రశ్నించడం లేదు..? అని నిలదీశారు.

రెండు నెలల కిందటే చంద్రబాబు అరెస్టు కావాలి

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుపల్లి

డాబాగార్డెన్స్: తప్పు చేసిన వ్యక్తులు ఎప్పటికైనా అరెస్టు కావడం ఖాయం. వాస్తవానికి చంద్రబాబునాయుడు రెండు నెలల కిందటే అరెస్టు కావాలి. వేల కోట్లు పెట్టుబడులు వస్తాయని చెప్పి చంద్రబాబు కోట్లు మింగేశారు. ఆ డబ్బు కూడా ముందుగా విదేశాలకు వెళ్లింది. ఆ తర్వాత చంద్రబాబు ఖాతాకు వచ్చాయని దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆరోపించారు. ఆశీల్‌మెట్ట సమీపంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రోజు బాబా సాహెబ్ అంబేడ్కర్ గుర్తుకొచ్చారని, తప్పు చేసిన వ్యక్తులు అరెస్టు అవుతారని తెలిపారు. ప్రభుత్వం మాజీ సీఎంగా చంద్రబాబుకు గౌరవం ఇవ్వడం వల్ల అరెస్టు ఆలస్యమైందన్నారు. చంద్రబాబు ఆదేశాలతో ఐదు దఫాలుగా డబ్బు డిపాజిట్ చేశారని, ముందు విదేశాలకు పంపి, ఆపై ఆ డబ్బు చంద్రబాబు ఖాతాలకు మళ్లించారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ కాక మరే రాష్ట్రంలోనైనా చంద్రబాబు ఉంటే ఇప్పటికే ఆయన జైల్లో ఉండేవారన్నారు. చంద్రబాబు మాత్రమే కాదు.. లోకేష్, గంటా శ్రీనివాసరావుల అరెస్టు తప్పదన్నారు.

ఎన్టీఆర్ ఆత్మకు శాంతి

చంద్రబాబునాయుడు అరెస్టుతో ఎన్టీఆర్ ఆత్మ శాంతిస్తుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఇక తెలుగుదేశం పార్టీ భూస్థాపితం అయినట్టేనని, గంటా, నారాయణ కూడా ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. అమరావతి భూముల పేరిట ప్రజల ఆస్తులు దోచుకున్నారని మండిపడ్డారు. పురందేశ్వరి చట్ట ప్రకారం మాట్లాడాలి. చంద్రబాబు బంధువుగా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే వాసుపల్లి విమర్శించారు. సమావేశంలో కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, పార్టీ నాయకులు యల్లపు రఘురాం, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పదవికి చంద్రబాబు రాజీనామా చేయాలి


మాట్లాడుతున్న మేయర్ హరి వెంకటకుమారి

ఆరిలోవ: ఆర్థిక నేరాలకు పాల్పడి సీఐడీ అధికారులు అరెస్టు చేసిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తన ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి డిమాండ్ చేశారు. చంద్రబాబునాయుడు అరెస్టు నేపథ్యంలో పెదగదిలిలో మేయర్ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ నిధులు దారి మళ్లించి మోసాలకు పాల్పడిన చంద్రబాబును సీబీఐ అధికారులు అరెస్టు చేయడం హర్షించదగినదన్నారు. ప్రభుత్వ సొమ్మును పప్పుబెల్లాల్లా పంచిపెట్టిన ఆయనను పక్కా ఆధారాలతో సీఐడీ అధికారులు అరెస్టు చేశారన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూ. 371 కోట్లు ప్రభుత్వ సొమ్మును దారి మళ్లించి అప్పట్లో కేబినెట్‌ను సైతం దారి తప్పించారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట మోసాలకు పాల్పడ్డారన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయన అవినీతికి తెరతీశారని ఆరోపించారు. రెండు నెలలకే రూ.3,356 కోట్లతో ప్రాజెక్టు పేరుతో మోసాలు చేశారన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గొలగాని శ్రీనివాస్, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ కె.మోహన్‌రావు, జహంగీర్ పాల్గొన్నారు.

చంద్రబాబు రూ.371 కోట్ల అవినీతికి పాల్పడ్డారు

నెడ్‌క్యాప్ ఛైర్మన్ కె.కె.రాజు


మాట్లాడుతున్న నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు

దసీతమ్మధార: 'మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.371 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఆయన అరెస్ట్‌తో అవినీతి బట్టబయలైంది. ప్రతి స్కీమ్‌ను స్కాం చేసిన ఘనత చంద్రబాబుదే..' అని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్ సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు అన్నారు. 14వ వార్డు బాలయ్య శాస్త్రి లే అవుట్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. షెల్ కంపెనీల ద్వారా చంద్రబాబు వందల కోట్ల రూపాయలు కొల్లగొట్టారన్నారు. 2014లో అధికారం చేపట్టిన రెండు నెలలకే స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంకు ఊపిరి పోశారని, ప్రాజెక్టు మొత్తం ఖర్చు రూ.3,356 కోట్లని, ఇందులో ప్రభుత్వ వాటా 10 శాతం కాగా, 90 శాతం సీమెన్స్ పెట్టుకుందని తెలిపారు. 2014–19 మధ్య ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు అవినీతిపై ఆగస్టు 4న ఐటీ శాఖ షోకాజు నోటీసులు జారీ చేసిందన్నారు. ఈ స్కామ్‌లో సుమారు రూ.118.98 కోట్ల అవినీతి జరిగినట్లు ఆరోపించారు. ఇవి ఎస్పీసీఎల్, ఎల్ అండ్ టీ నుంచి వచ్చిన డబ్బులన్నారు. మనోజ్ వాసుదేవ్ అనే వ్యక్తే చంద్రబాబుకు నేరుగా లంచాలు చేర వేయడంలో సూత్రధారి, పాత్రధారి అని ఆరోపించారు. రూ.8 వేల కోట్ల ఇళ్ల నిర్మాణ కాంట్రాక్ట్ షాపూర్జీ పల్లోంజీకి అప్పగించారన్నారు. పక్కాగా ఆధారాలు ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ చంద్రబాబును వదలడానికి వీల్లేదన్నారు. ఇందులో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వాటా ఎంతో తేలాల్సిన అవసరం ఉందన్నారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, స్టాండింగ్ కమిటీ సభ్యులు కంటిపాము కామేశ్వరి, చల్లా రజని, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్‌రాజు, అల్ల లీలావతి, పి.ఉషశ్రీ, రెయ్యి వెంకటరమణ, బర్కత్ ఆలీ, కిరణ్‌రాజు, అల్ల శ్రీనివాస్, నీలి రవి, పైడి రమణ, అమర్ రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు శేష జీవితం జైలుకే అంకితం



చంద్రబాబు అరెస్ట్ అవినీతి రాజకీయ నాయకులకు ఒక గుణపాఠం. పాలించమని అధికారం ఇస్తే దాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు ఒక అవినీతి మహా సముద్రాన్నే సృష్టించాడు. చంద్రబాబు జీవితం మొత్తం అవినీతి, మోసం, కుట్ర కుతంత్రాలతో నిండిపోయింది. అతని అవినీతి పాపాలు పండి ఈ రోజు అరెస్ట్ అయ్యారు. యువత భవితను, భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా..వారి కోసం వెచ్చించిన రూ. 371 కోట్లను బుక్కిన ఆయన అరెస్ట్ కావడం వంద శాతం కరెక్టు. రాష్ట్రంలో ప్రజలంతా చంద్రబాబు లాంటి అవినీతి పరుడిని అరెస్ట్ చేయడాన్ని హర్షిస్తున్నారు.

–కొండా రాజీవ్ గాంధీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి

బాబు అవినీతి బట్టబయలయింది

ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

పెదగంట్యాడ: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అరెస్టుతో ఆయన చేసిన అవినీతి తేటతెల్లమైందని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. స్థానిక బీసీ రోడ్డులోని టీఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నేతలనే జలగల్లా పీడించిన చంద్రబాబు నాయుడుకు ఈ అవినీతి ఒక లెక్కే కాదని దుయ్యబట్టారు. ప్రజాక్షేత్రంలో ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ ఆయన వైఖరిలో మార్పు రాలేదని ఎద్దేవా చేశారు. సుపరిపాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి చేసి అడ్డంగా దొరికిపోయాడన్నారు. అటువంటి అవినీతి పరునికి పవన్ కల్యాణ్ సహకారం అందించడం సరికాదన్నారు.

స్కీము పేరుతో స్కాములు


మాట్లాడుతున్న వీసం రామకృష్ణ తదితరులు

నక్కపల్లి: స్కీముల పేరుతో స్కాములకు పాల్పడి వందలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్న చంద్రబాబు చట్టానికి అతీతుడు కాదని, అందుకే సీఐడీ అరెస్టు చేసిందని ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. శనివారం నక్కపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో బోగస్ కంపెనీలను ఏర్పాటు చేసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించారన్నారు. 2022లోనే ఈ విషయంపై సీఐడీ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించిందన్నారు. సమగ్రంగా విచారించిన తర్వాతే చంద్రబాబు పాత్ర ఉందని నిర్ధారించుకుని అన్ని ఆధారాలతో చంద్రబాబును ఏ1గా చేర్చారన్నారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే నిజాయితీగా పోలీసుల విచారణ ఎదుర్కోవాలని, ఈ స్కాములో తన ప్రమేయం లేదని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజా ధనాన్ని దోచుకున్న బాబుకు శిక్ష తప్పదు

ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం: స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌పై సీఐడీ విచారణలో లభించిన ఆధారాలతోనే చంద్రబాబును అరెస్టు చేశారని, ఇందులో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ప్రజా ధనాన్ని అడ్డుగోలుగా దోచుకున్న చంద్రబాబు శిక్ష అనుభవించక తప్పదన్నారు. రాజకీయ దురుద్దేశం ఉంటే 2021లోనే చంద్రబాబును అరెస్టు చేయాలన్నారు. చంద్రబాబు తప్పు చేయలేదు నుకుంటే కోర్టులో నిరూపించుకోవాలన్నారు. రూ.371 కోట్ల స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు కీలకమన్నారు. కేబినెట్‌ను తప్పుదారి పట్టించి ఒప్పందంలో మరొకటి పెట్టి డబ్బులు కాజేశారన్నారు. ఆధారాలు ఉన్నందు వల్లే సీఐడీ పోలీసులు అరెస్టు చేశారన్నారు. పక్కా ఆధారాలతో సీఐడీ పోలీసులు అరెస్టు చేస్తే, చంద్రబాబు సత్యశీలుడని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, టీడీపీ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అయ్యన్నపాత్రుడు లాంటి వ్యక్తులు ప్రభుత్వంపై ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారన్నారు. వాస్తవాలు మాట్లాడితే ప్రజలు హర్షిస్తారన్నారు. ఈ స్కామ్‌లో ప్రమేయం ఉన్న టీడీపీ నాయకులు జైలు ఊచలు లెక్కించక తప్పదన్నారు. సత్యం ఎప్పటికైనా గెలుస్తుందన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ వచ్చిన చంద్రబాబుకు శిక్షణ అనుభవించే రోజులు దగ్గర పడ్డాయన్నారు.

పక్కా ఆధారాలతోనే అరెస్ట్


మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు

పాయకరావుపేట: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును పక్కా ఆధారాలతోనే సీబీఐ అరెస్టు చేసిందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, ఉత్తరాంధ్ర రైతు విభాగం ఇన్‌చార్జ్ చిక్కాల రామారావు అన్నారు. తొలుత ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ డబ్బు విడుదల చేయలేదని, చంద్రబాబు ఒత్తిడితోనే విడుదల చేసినట్లు ఫైనాన్స్ శాఖ అధికారులే చెప్పడం గమనార్హమన్నారు. ఈ డబ్బును విదేశాలకు పంపించి, మరలా ఇక్కడకు రప్పించుకోవడం జరిగిందన్నారు. ఎవరు తప్పు చేసినా చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. చంద్రబాబు అవినీతికి పాల్పడకపోతే దర్యాప్తు సంస్థలకు ఆధారాలు సమర్పించి, నిరూపించుకోవాలన్నారు.

ప్రతిభకు 'పట్టా'భిషేకం

ఘనంగా ఏయూ స్నాతకోత్సవం

ఎంవీపీకాలనీ: ఆంధ్ర విశ్వ విద్యాలయం సంయుక్త స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. పట్టాలు స్వీకరించేందుకు అభ్యర్థులు కుటుంబ సభ్యులతో సహా హాజరయ్యారు. పట్టాలు స్వీకరించిన అనంతరం పలువురు తమ ఆనందాన్ని 'సాక్షి'తో పంచుకున్నారు.


స్నాతకోత్సవానికి హాజరైన అతిథులు, డాక్టరేట్లు సాధించిన పరిశోధకులు

హాస్టల్ భవనాలు ప్రారంభం


హాస్టళ్లను ప్రారంభిస్తున్న గవర్నర్ నజీర్

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన మూడు హాస్టల్ భవనాలను గవర్నర్ అబ్దుల్ నజీర్ స్నాతకోత్సవం వేదికపై నుంచి ప్రారంభించారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు నిర్మించి బహూకరించిన సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య హాస్టల్, అంతర్జాతీయ విద్యార్థులకు నిర్మించిన భారత్ జీ–20 ప్రెసిడెన్సీ హాస్టల్, కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన శతాబ్ది క్లాసిక్ హాస్టల్ భవనాల శిలాఫలకాలను గవర్నర్ ఆవిష్కరించారు.

మంచి అనుభూతి



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేయడంతోపాటు స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా అందుకోవడం మంచి అనుభూతినిచ్చింది. మాది విజయనగరం జిల్లా గంట్యాడ. ఏయూ లైబ్రరీ సైన్స్ విభాగం ద్వారా నేను పరిశోధనలు చేసినందుకు గానూ 2019లో ఏయూ డాక్టరేట్ ప్రకటించింది. ఏయూ లైబ్రరీకి ప్రత్యేక స్థానం ఉంది. ప్రస్తుతం శ్రీకాకుళంలోని ఐఐఐటీలో అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్నాను. – డాక్టర్ ఆర్.రమేష్

చాలా ఆనందంగా ఉంది



స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా అందుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మాది కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు. పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ద్వారా 2021లో పీహెచ్‌డీ పూర్తి చేశాను. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు వర్సిటీ ఉన్నతాధికారుల చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నాను. – డాక్టర్ జె.సువర్ణరాజు

మరిచిపోలేని జ్ఞాపకం



విశ్వవిద్యాలయం నుంచి స్నాతకోత్సవం ద్వారా పట్టా అందుకోవాలన్నది ప్రతి పరిశోధక విద్యార్థి కల. ప్రతిష్టాత్మక ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్‌ను అందుకోవడం జీవితంలో మరచిపోలేని జ్ఞాపకంగా భావిస్తున్నాను. ఏయూ ఆంగ్ల విభాగం ఆచార్య టి.నారాయణ పర్యవేక్షణలో పాలిటెక్నిక్ స్టూడెంట్స్ రైటింగ్ స్కిల్స్ అంశంపై పరిశోధనలు చేశాను. – డాక్టర్ ఎస్.గుణాదేవి

గిరిజనుల ప్రగతికి దోహదం



ఏయూ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ విభాగం ద్వారా గిరిజనుల స్థితిగతులపై పరిశోధనలు చేశారు. ఆచార్య యూబీ రెడ్డి, ఆచార్య భైరాగిరెడ్డి పర్యవేక్షణలో చేసిన పరిశోధనలకు గానూ 2021లో ఏయూ నాకు డాక్టరేట్ ప్రకటించింది. మాది విజయనగరం జిల్లా కోనూరు. నా పరిశోధనల ద్వారా గిరిజనుల అభివృద్ధి మార్గాలను సూచించాను. – డాక్టర్ ఎం.రాజగోపాల్‌నాయుడు

భువనచంద్ర సాహిత్యంపై..



మాది శ్రీకాకుళం జిల్లా పలాస దరి కలజాడ. ఏయూ తెలుగు విభాగం ద్వారా ఆచార్య యోహాన్‌బాబు పర్యవేక్షణలో నేను చేసిన పరిశోధనలకు గానూ 2018లో ఏయూ డాక్టరేట్ ప్రకటించింది. సినీ గేయ రచయిత భువనచంద్ర కథా సాహిత్యంపై నేను పరిశోధనలు చేశాను. ఆయన రాసిన 870 సినిమా పాటలు కాకుండా కథా సాహిత్యంపై చేసిన పరిశోధనలకు డాక్టరేట్ పొందడం సంతృప్తినిచ్చింది. – డాక్టర్ వి.హేమసుందరరావు


బెస్ట్ థీసిస్ అవార్డు అందుకున్నా..



మాది గుంటూరు జిల్లా బాపట్ల దరి గోపాలపురం. ఆంధ్రవిశ్వవిద్యాలయం సంస్కృతం విభాగం ద్వారా నేను చేసిన పరిశోధనలకు గానూ డాక్టరేట్ లభించింది. ఆచార్య గాయత్రిదేవి పర్యవేక్షణలో పరిశోధనలు చేశాను. బెస్ట్ థీసిస్ అవార్డు లభించడం ఆనందాన్నిచ్చింది. స్నాతకోత్సవంలో పట్టాను అందుకోవడం మధురానుభూతిని కలిగించింది. – డాక్టర్ టి.శిరీష్‌కుమార్

స్వతంత్రంగా న్యాయవ్యవస్థ

సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు



సభలో ప్రసంగిస్తున్న సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు

విశాఖ లీగల్ : ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ స్వతంత్రమైనదని భారత సర్వోన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు అన్నారు. శనివారం విశాఖలోని బీచ్ రోడ్ ఒక హోటల్లో ప్రముఖ న్యాయవాది టీవీఎస్కే కనకరాజు రచించిన విచారణ న్యాయవాది పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో అన్ని వృత్తుల కంటే న్యాయవాద వృత్తి అత్యంత ఉత్తమమైనదిగా తెలిపారు. దిగువ న్యాయస్థానాల్లో వచ్చే తీర్పులు సర్వోన్నత న్యాయస్థానాలకు ఒక నిఘంటువుగా వివరించారు. ప్రముఖ న్యాయవాదిగా కనకరాజు తమ అనుభవాలను పుస్తక రూపంలో తీసుకురావడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రతి న్యాయవాది వృత్తిలో ప్రవేశించిన తొలి అడుగుల్లోనే ఈ పుస్తకాన్ని చదవడం అవసరమన్నారు. కోర్టులో కేసులు దాఖలు చేసే విధానం, న్యాయవిద్య, దిగువ న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులు వంటి అంశాలను పొందుపరిచిన తీరు న్యాయవాదులకు ఎంతో ఉపయుక్తమన్నారు. ప్రజల హక్కులు పరిరక్షించే న్యాయవాదులకు ఇటువంటి రచనలు అవసరమన్నారు. ఇటీవల ప్రచార మాధ్యమాలు న్యాయమూర్తుల పట్ల చూపిస్తున్న అత్యుత్సాహం, మితిమీరిన ప్రచారం న్యాయవ్యవస్థకు గొడ్డలిపెట్టుగా తయారైందని తీవ్రంగా స్పందించారు. దేశంలో న్యాయమూర్తులు స్వతంత్రమైనవారిగా చెప్పారు. ఇటీవల కాలంలో కనీసం తమ వ్యక్తిగత విషయాలపై కూడా ప్రచార సాధనాలు ప్రదర్శిస్తున్న తీరు శోచనీయమన్నారు. కనీసం దేవాలయ సందర్శనలు కూడా స్వేచ్ఛ లేకుండా ఉందన్నారు. ప్రచార సాధనాలు తమ పరిమితులు హద్దు మీరకుండా ఉంటే న్యాయమూర్తులకు స్వేచ్ఛ ఉంటుందన్నారు. కోర్టులలో వివిధ ధ్రువీకరణ పత్రాల గురించి క్షుణ్ణంగా తెలుసుకుని న్యాయవాదులు తమ కేసులను వాదించాలని సూచించారు. పుస్తక రచయిత, ప్రముఖ న్యాయవాది టీ.వీ.ఎస్ కె కనకరాజు మాట్లాడుతూ తాను 35 ఏళ్లుగా అనేక దినపత్రికల్లో స్థానిక, జాతీయస్థాయిలో ఎన్నో వ్యాసాలు రాసినట్లు చెప్పారు. పుస్తక రచనకు సహకరించిన ప్రముఖ న్యాయవాది కె.వి రామ్మూర్తి, ఆచార్య ప్రసన్న కుమార్, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. సెంటర్ ఫర్ పాలసీ స్టడీస్ వ్యవస్థాపకులు ఆచార్య ఏ.ప్రసన్న కుమార్ తమ ప్రసంగంలో పుస్తకాలు రచన ఇతరులకు మంచి మార్గాన్ని అందించడానికి ఉపయుక్తమవుతుందన్నారు. కనకరాజు రచించిన విచారణ న్యాయవాది పుస్తకం న్యాయ విద్యార్థులకు సైతం చదవాలన్నారు. కార్యక్రమంలో విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు, కార్యదర్శి పైలా శ్రీనివాసరావు, పలువురు సీనియర్ న్యాయవాదులు న్యాయమూర్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

- విశాఖ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి శ్రీదేవి
- మెగా లోక్ అదాలత్‌లో 10,556 కేసుల రాజీ


లోక్ అదాలత్‌ను పర్యవేక్షిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్

విశాఖ లీగల్: రాజీ మార్గమే రాజమార్గమని విశాఖ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎస్.శ్రీదేవి అన్నారు. విశాఖ జిల్లా కోర్టులోని లోక్ అదాలత్ ప్రాంగణంలో శనివారం మెగా లోక్ అదాలత్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమన్యాయం, శాశ్వత పరిష్కారం న్యాయ సేవ ప్రాధికార సంస్థ ద్వారా లభిస్తుందన్నారు. ఇరుపక్షాలు సంపూర్ణ ఫలాలు పొందడానికి ఈ అదాలత్ పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా బ్యాంకులు, బీమా సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, కార్మిక సమస్యలు, విడాకులకు సంబంధం లేని కుటుంబ న్యాయస్థానం కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. రెండో అదనపు న్యాయమూర్తి ఎం.వెంకటరమణ మాట్లాడుతూ సత్వర, శాశ్వత న్యాయం పొందడానికి న్యాయ సేవ ప్రాధికార సంస్థ ఒక చక్కని మార్గమని సూచించారు. లోక్ అదాలత్ ఇచ్చే తీర్పులు శాశ్వతమైనవన్నారు. న్యాయ సేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి ఎంవీ శేషమ్మ మాట్లాడుతూ కేసుల రాజీకి 39 బెంచీలు ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం వరకు 10,556 కేసులు రాజీ అయినట్లు చెప్పారు. కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సమాంతర న్యాయ సహాయకులు, సేవా సంస్థల ప్రతినిధులు, వివిధ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

తేలికపాటి వర్షం


నగరంలో కురుస్తున్న వర్షం

సాక్షి, విశాఖపట్నం: విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో శనివారం తేలికపాటి వర్షం కురిసింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో ఉదయం నుంచి చిరుజల్లులు ఆరంభమయ్యాయి. సాయంత్రం వరకు తెరలు తెరలుగా కురిసిన వర్షానికి నగరం చిత్తడిగా మారింది. ఉదయం 8.30 గంటల నుంచి రాత్రి వరకు అనకాపల్లి జిల్లా మాకవరపాలెం, వరవాడల్లో 2.1 సెం.మీలు, అచ్యుతాపురంలో 1.7, విశాఖ జిల్లా పెదగంట్యాడలో 1.5, పెందుర్తి, మహరాణిపేటల్లో 1.2, సీతమ్మధారలో 1.1 సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైంది. ఆదివారం కూడా నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.



ఈఎండీ, ఎఫ్ఎస్‌డీ, ఏఎస్‌డీలు చెల్లించాలి

జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు


జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

డాబాగార్డెన్స్: ఈఎండీ, ఎఫ్ఎస్‌డీ, ఏఎస్‌డీ లయబిలిటీ పీరియడ్ దాటిన వెంటనే చెల్లింపులు జరపాలని జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంప చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి రంధి సాధూరావు కోరారు. కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ పరిచయ కార్యక్రమం శనివారం నగరంలోని ఓ హోటల్‌లో జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా వి.సత్యనారాయణ, కన్వీనర్‌గా రాజాన వెంకటరావు, ఆడిటర్‌గా రవీంద్రనాథ్, అసోసియేషన్ అధ్యక్షుడిగా గొంప చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా రంధి సాధూరావు, కోశాధికారిగా ఆర్.నరసింగరావు, ఉపాధ్యక్షులుగా పీఎస్ ప్రసాద్, బరల రామానాయుడు, పి.అప్పలరాజు, గుర్రాల దేముడు, ఎం.సంజీవరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అల్లు గోవిందరావు, జాయింట్ సెక్రటరీలుగా పిల్లా సూరిబాబు, రాజాన రాంబాబు, ఎంవీ సత్యనారాయణ, దాసరి గణేష్, టి.లక్ష్మారెడ్డి, సిరికి శ్రీనివాసరావుతోపాటు 14 మంది సభ్యులను అసోసియేషన్ చైర్మన్ రొంగలి జగన్నాథం పరిచయం చేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సుమారు రూ.300 కోట్లు పెండింగ్‌లో ఉండగా, దాదాపు రూ.282 కోట్లు బిల్లులు ఈ ప్రభుత్వ హయాంలోనే చెల్లించారన్నారు. ప్రస్తుతం రూ.150 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. చేస్తున్న పనులకు వెంటనే బిల్లులు చెల్లిస్తున్నందున జీవీఎంసీ కాంట్రాక్టర్ల తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్, మంత్రులు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

లారీ ఢీకొని ఉద్యోగి మృతి


రాజేష్(ఫైల్)

గోపాలపట్నం: జాతీయ రహదారిపై పంజాబీ ధాబాకు సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి సివిల్ సప్లై ఉద్యోగిగా ఎయిర్‌పోర్టు పోలీసులు గుర్తించారు. లారీ ఢీకొట్టిన ప్రమాదంలో అతను మృతి చెందిన విషయం విదితమే. చీడికాడలో నివాసముంటున్న సబ్బవరపు రాజేష్(32) ఓ పనిపై శుక్రవారం ఎంవీపీ కాలనీకి వచ్చారు. తిరుగు ప్రయాణంలో బైక్‌పై వెళ్తున్నారు. ధాబా దాటిన తర్వాత అదే దారిలో వస్తున్న లారీ పక్క భాగం ఆయన్ని రాసుకుపోవడంతో అదుపు తప్పి పడిపోయాడు. అతని తలపై నుంచి లారీ వెనుక చక్రాలు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. రాజేష్ పరవాడలో సివిల్ సప్లై శాఖలో అవుట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

65 కిలోల గంజాయి స్వాధీనం

తాటిచెట్లపాలెం: విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో 65 కిలోల గంజాయిని ప్రభుత్వ రైల్వే పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. వివరాలివీ.. స్టేషన్‌లో జీఆర్పీ, ఆర్పీఎఫ్‌ల తనిఖీల్లో భాగంగా ఒడిశాకు చెందిన ఆరుగురి లగేజీలను పరిశీలించారు. అందులో 65 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వీరంతా ఒడిశాలోని కేసంగి నుంచి విజయవాడకు గంజాయి తరలిస్తున్నట్లు తెలిసింది. వీరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఎస్ఐలు వి.బాలాజీరావు, బి.అప్పలనాయుడు, జి.శ్రీనివాసరావు, టి.కామేశ్వరరావు, ఎం.మధుసూధనరావు, కె.రామకృష్ణ పాల్గొన్నారు.